షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక
RNI : APTEL / 2023 / 89152
1 YEAR HAPPY WORK ANNIVERSARY...
సంపుటి : 2 సంచిక : 12 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శనివారం 23 నవంబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు
VOLUME : 02 ISSUE : 12 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Saturday 23 Novmbar 2024 PAGES : 8 PRICE : 5/-


## ‘పవర్’ఫుల్ ప్రొటెక్టర్ ..
# పవన్ కళ్యాణ్



- ఆయన మాటిచ్చాడంటే.. మార్పు తెస్తాడంతే..
- ఆడబిడ్డల భద్రతకు ప్రభుత్వం ముందడుగు
- పదుల సంఖ్యలో అదృశ్యమైన మహిళల ఆచూకీ లభ్యం
- తూర్పు, పశ్చిమ, కృష్ణా జిల్లాల్లో మిస్సింగ్ కేసులు కొలిక్కి..
- ఇళ్ళకు తిరిగొస్తున్న బాధితుల నోటివెంట షాకిచ్చే నిజాలు
- మహిళల భద్రత, రక్షణకు ప్రత్యేక సెల్ ఏర్పాటుకు కసరత్తు
- సోషల్ ‘సైకో’ల భరతం పట్టేందుకు ‘డిప్యూటీ సీఎం’ ఆదేశాలతో పోలీసుల ఉరుకులు
- వేగవంతమైన పరిపాలనా మార్పులో ‘పవన్’ మార్క్
- కూటమి సర్కారుతీరుపై మహిళాలోకం హర్షం వ్యక్తం

**అమరావతి:**

ఏపీ డిప్యూటీ సీఎం, జనసేనాని కొణిదెల పవన్ కళ్యాణ్ పేరు ఇప్పుడు జాతీయ స్థాయిలో మార్మోగుతుంది. సమాజాన్ని వేగవంతంగా మార్పు చేసే ప్రభావశీలమైన వ్యక్తుల్లో ఆయన ఒకరుగా నిలిచారు. ప్రధానంగా ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఆయన శక్తిసామర్థ్యాలు ఇప్పటికే రుజువైన క్రమంలో.. పవన్ కళ్యాణ్ ను నాడు ఎగతాళి చేసినోళ్లే నేడు ప్రసంసిస్తున్నారు. ఆయన మాటల్లోని నిజాల్ని, వారి ధృఢసంకల్పంలోని నిజాయితీని వేనోళ్ళ కొనియా డుతున్నారు. గడచిన ఐదేళ్ళ వైకాపా పాలనలో మహిళలు, చంటిబిడ్డల అదృశ్యాలపై పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలపై విమర్శలతో తీవ్ర దుమారం రేపిన వైరి శిబిరాలు ఈరోజు నోళ్ళు మూసుకున్నాయి. రాష్ట్రం లోని పలు ప్రాంతాల్లో నమైదైన మహిళల మిస్సింగ్ కేసులు ఒక్కొక్కటిగా కొలొక్కివస్తున్నాయి. నిన్నటి దాకా మాకెందులే అని కూర్చొన్న పోలీసు యంత్రాంగం సైతం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాలతో అదృశ్యమైన మహిళల ఆచూకీ కోసం ఉరుకులు పరుకులు పెడుతున్నారు. ఫలితంగా, రాష్ట్రంలో అనేకచోట్ల పదుల సంఖ్యలో అదృశ్యమైన మహిళలు, బాలికలు తిరిగి ఇళ్ళకు చేరుకుంటున్నా రు. ఇటీవల భీమవరం, విజయవాడ, మంగళగిరి ప్రాంతాల్లో మిస్సయిన బాధితుల్ని సురక్షంగా వెనక్కి తీసుకురావడంలో పోలీసుల కృషిని పవన్ కళ్యాణ్ అభినందించారు. మరోవైపు ఆడవాళ్ళనే లక్ష్యంగా పెట్టుకుని సోషల్ మీడియాలో వేధిస్తున్న సైకోల భరతం పట్టాలని పవన్ కళ్యాణ్ కన్నెర్రతో పోలీస్ డిపార్ట్మెంట్ ప్రత్యేక విభాగం కదం తొక్కుతోంది. కేసుల నమోదుతో సోషల్ సైకోలంతా జైళ్ళకు బారులు తీరుతున్నారు. - మిగతా3లో



## ముగిసిన మోదీ విదేశీ పర్యటన

- స్వదేశానికి పయనం
- తాజాగా ఐదు రోజుల విదేశీ పర్యటను ముగించుకొని మోదీ స్వదేశానికి పయనమయ్యారు
- 17 ఏళ్లలో భారత ప్రధాని నైజీరియాలో పర్యటించడం ఇదే తొలిసారి కావడం విశేషం.
- పర్యటనలో భాగంగా నైజీరియాలోని భారతీయుల్ని ఉద్దేశించి మోదీ ప్రసంగించారు.

## ఏపీ బ్రాండ్
# దెబ్బతీశారు



- జగన్ చిట్టా బయటపెట్టిన చంద్రబాబు
- నేను ఐదోసారి కూడా ముఖ్యమంత్రిగా వస్తా
- సీఎం చంద్రబాబు ఇంట్రెస్టింగ్ కామెంట్స్
- విజన్ డాక్యుమెంట్-2047పై చంద్రబాబు ప్రసంగం
- మంచి పనులు చేస్తే ప్రజలు గెలిపిస్తారని వెల్లడి
- తాను పదోసారి కూడా ఎమ్మెల్యేను అవుతానని ధీమా

**అమరావతి**

అదానీ కుంభకోణంపై ఏపీ శాసనసభలో హిట్ డిస్కషన్ జరిగింది. అసత్యాలను జగన్ పదేపదే చెప్పి ప్రజలను మోసం చేశారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆరోపించారు. ఏపీ బ్రాండ్‌ను జగన్ దెబ్బతీశారని ఏకిపారేశారు. చరిత్రలో ఏ రాజకీయ నేత చేయనన్ని తప్పులు జగన్ చేశారని విమర్శలు చేశారు. గతంలో వ్యవస్థలు, అధికార యంత్రాంగం నిర్వీర్యమైందని ఆరోపించారు. షార్ట్, మీడియం, లాంగ్ టర్మ్ లక్ష్యాలతో ముందుకెళ్తున్నామని ఉద్ఘాటించారు. వైసీపీ ప్రభుత్వం అమరావతిని విధ్వంసం చేసిందని ధ్వజమెత్తారు. పోలవరం డయాఫ్రమ్ వాల్‌ను గోదావరిలో కలిపారని చెప్పారు. భద్రత లేక ఏపీకి పెట్టుబడులు రావటం లేదని ఆవేదన - మిగతా3లో



## మహిళల ఆరోగ్య భద్రతే
# కూటమి ప్రభుత్వ లక్ష్యం

- మూడు వారాల్లోనే దీపం-2 పథకం క్రింద 50 లక్షల మంది లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ
- రాష్ట్ర పౌర సరఫరాలు, ఆహారం, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్
- జగన్ మోహన్ రెడ్డి కావాలనే దీపం-2 పథకంపై దుష్ప్రచారం
- గ్యాస్ కంపెనీలు ఇచ్చిన అధికారిక లెక్కల ప్రకారం రాష్ట్రంలో 1 కోటి 55 లక్షల 200 ల గ్యాస్ కనెక్షన్లు

**అమరావతి**

కుటుంబాల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన దీపం-2 పథకం ద్వారా లబ్ధిపొందిన వారి సంఖ్య మూడు వారాల్లోనే 50 లక్షల మైలురాయిని చేరుకోవడం గర్వకారణమని రాష్ట్ర ఆహార, పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ - మిగతా3లో

# ఏపీ శాసన సభ నిరవధిక వాయిదా

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలను నిరవధికంగా వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ సిహెచ్ అయ్యన్న పాత్రుడు శుక్రవారం అసెంబ్లీలో ప్రకటించారు. అంతకు ముందు ఆయన సభలో మాట్లాడుతూ.. విజన్ డాక్యుమెంట్-2047పై చర్చ అనంతరం అసెంబ్లీ నిరవధికంగా వాయిదా పడింది. నవంబరు 11న ప్రారంభమైన అసెంబ్లీ సమావేశాలు 10 రోజుల పాటు జరిగాయి. మొత్తం 59 గంటల 55 నిమిషాల పాటు సభా కార్యకలాపాలు కొనసాగాయి. ఈ సమావేశాల్లో ఏపీ అసెంబ్లీలో మొత్తం 21 బిల్లులు ఆమోదం పొందాయి. 3 ప్రభుత్వ తీర్మానాలకు ఆమోదం లభించింది. అసెంబ్లీలో వివిధ చర్చల్లో 120 మంది సభ్యులు పాల్గొన్నారు. ఈ సమావేశాలు మొత్తం 10 రోజులు జరిగాయన్నారు. ఇంకా వివరించాలంటే... 59 గంటల 55 నిముషాలు సమావేశం జరిగాయని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో 21 బిల్లులు ప్రవేశపెట్టి.. ఆమోదించినట్లు వివరించారు. ఈ సభలో సభ్యులు అడిగిన 75 ప్రశ్నలకు.. మంత్రులు సమాధానం ఇచ్చారన్నారు.

**సీఎం చంద్రబాబుతోపాటు మంత్రులు..**

అలాగే సీఎం చంద్రబాబు నాయుడితోపాటు మంత్రులు ఎనిమిది ప్రకటనలు చేశారని చెప్పారు. సభలో వివిధ అంశాలపై 120 మంది సభ్యులు ప్రసంగించారని పేర్కొన్నారు. ఈ సభలో రెండు లఘు చర్చలతో పాటు, మూడు ప్రభుత్వ తీర్మానాలను ఆమోదించారని గుర్తు చేశారు. ఇక ఈ సమావేశాల్లోనే డిప్యూటీ స్పీకర్ ఎన్నిక జరిగిందన్నారు. అదే విధంగా మూడు కమిటీలకు ఎన్నిక సైతం జరిగిందని పేర్కొన్నారు.



**పీఏసీ కమిటీ సభ్యులుగా..**

ఈ సందర్భంగా వివిధ కమిటీలలో ఎన్నికైన సభ్యుల పేర్లను ఈ సందర్భంగా స్పీకర్ ప్రకటించారు. పీఏసీ కమిటీ విజేతలుగా.. నక్కా ఆనందబాబు, అరిమిల్లి రాధాకృష్ణ, అశోక్ రెడ్డి, రామంజనేయులు, జయనాగేశ్వరరెడ్డి, కోళ్ల లలిత కుమారి, శ్రీరాంతాతయ్య, పులపర్తి రామాంజనేయులు, విష్ణుకుమార్ రాజు ఎంపికయ్యారు.

**అంచనాల కమిటీకి..**

అలాగే అంచనాల కమిటికీ భూమా అఖిల ప్రియ, బండారు సత్యానందం, వాల్మీకి పార్ధసారథి, ఏలూరి సాంబశివరావు, నిమ్మక జయకృష్ణ, కందుల నారాయణ రెడ్డి, సుధీర్ కుమార్లను... అలాగే ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ విజేతలుగా అయితాబత్తుల ఆనందరావు, ఈశ్వరరావు, సత్యనారాయణ, గౌతు శిరీష్, కూన రవికుమార్, వర్ల కుమార్ రాజా, తెనాలి శ్రవణ్ కుమార్, వసంత కృష్ణ ప్రసాద్, రంగారావు ఎంపికయ్యారు. అదే విధంగా విశాఖ డెయిరీ అక్రమాలపై ప్రత్యేక సభా సంఘం వేయాలని అసెంబ్లీ నిర్ణయించిందన్నారు.

**కుటమికి పట్టం..**

ఈ ఏడాది మే, జూన్ మాసాల్లో సార్వత్రిక ఎన్నికలతోపాటు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకి ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో కూటమికి ఆంధ్రప్రదేశ్ ఓటరు పట్టం కట్టాడు. దీంతో చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. అయితే ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ కాలపరిమితి ఈ నవంబర్ మాసంతో ముగియనుంది.

**అందుకే సభలో బడ్జెట్..**

ఈ నేపథ్యంలో10 రోజుల క్రితం ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమైనాయి. ఈ సమావేశాల్లో 2024 – 25 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్‌ను మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశ పెట్టారు. అయితే అసెంబ్లీ సమావేశాలకు వైసీపీ అధినేత వైఎస్ జగన్‌తోపాటు ఆ పార్టీ సభ్యులు డుమ్మా కొట్టారు. తనకు ప్రతిపక్ష హోదా కేటాయించాలంటూ ఏపీ స్పీకర్‌ను వైసీపీ అధినేత వైఎస్ జగన్ కోరారు.

**న్యాయస్థానానికి మాజీ సీఎం..**

ఎమ్మెల్యేల సంఖ్య బలం లేకుండా.. ఆ హోదా కేటాయించ లేమంటూ వైసీపీ అధినేతకు స్పీకర్ స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో న్యాయస్థానాన్ని వైఎస్ జగన్ ఆశ్రయించిన సంగతి తెలిసిందే. ప్రతిపక్ష హోదా కేటాయించని నేపథ్యంలో సభకు హాజరు కానని వైఎస్ జగన్ ఇప్పటికే స్పష్టం చేసిన విషయం విధితమే. ఇక ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ 131, జనసేన పార్టీ 21, వైఎస్ఆర్‌సీపీ 11, బీజేపీ 8 మంది సభ్యులు విజయం సాధించారు.

## మహిళల ఆరోగ్య భద్రతే కూటమి ప్రభుత్వ లక్ష్యం

-మొదటిపేజీ తరువాయి

మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. శుక్రవారం విజయవాడ, కృష్ణలంకలోని కోత మిషన్ రోడ్డు ప్రాంతంలో జరిగిన దీపం-2 ప్రత్యేక కార్యక్రమంలో మంత్రి నాదెండ్ల మనోహర్, విజయవాడ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దె రామ్మోహన్, పౌర సరఫరాల కార్పొరేషన్ వీసీ, ఎండీ జి.వీరపాండ్యన్, జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ డా. నిధి మీనా, విజయవాడ ఆర్‌డీవో కె.చైతన్య తదితరులు పాల్గొని లబ్ధిదారు ఎం.కోటేశ్వరమ్మ, కుటుంబ సభ్యులతో ముచ్చటించారు. గ్యాస్ స్టవ్‌పై టీ కాచి, రుచి చూశారు. మాలాంటి కుటుంబాలకు ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా అందిస్తే.. ఒక్కో కుటుంబానికి ఏడాదికి రూ.2,476.50 ప్రయోజనం లభిస్తుంది. ఇలాంటి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాల వల్ల పిల్లల్ని బాగా చదివించుకోగలుగుతున్నామని చెబుతూ ఆమె ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా కోటీ 55 లక్షల వంట గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయని.. దీపావళి పండుగ రోజు ప్రతి మహిళ కళ్లల్లో సంతోషం నింపే విధంగా అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా అందించే దీపం-2 పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీకాకుళం జిల్లాలో లాంఛనంగా ప్రారంభించారని.. పథకం విజయవంతంగా అమలవుతోందని పేర్కొన్నారు. నారా చంద్రబాబు నాయుడు 1999లో దేశంలోనే మొదటిసారిగా మహిళల ఆరోగ్య భద్రత గురించి ఆలోచించి కట్టెల పొయ్యి పొగతో అనారోగ్య సమస్యలు వస్తాయనే ఉద్దేశంతో దీపం పథకాన్ని ప్రారంభించారని వివరించారు. గ్యాస్ కనెక్షన్, ఆధార్ కార్డు, రేషన్ కార్డు ఉంటే చాలని ఇప్పుడు దీపం-2 పథకం ద్వారా లబ్ధిపొందొచ్చన్నారు. ప్రతిపక్షాలు, మాజీ సీఎం జగన్ కావాల్నా దుష్ప్రచారం చేస్తున్నారని, గ్యాస్ కనెక్షన్ల సంఖ్యపై కూడా అవగాహన లేకుండా కోటి 85 లక్షలు అంటూ ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారు. మూడు గ్యాస్ కంపెనీలు అందించిన సమాచారం మేరకు రాష్ట్రంలో కోటి 55 లక్షల 200 గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయని.. అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి పథకం అందేలా రూ. 894 కోట్ల అడ్వాన్సును గ్యాస్ కంపెనీలకు అందజేయడం జరిగిందన్నారు. గౌరవ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి రాష్ట్రంలోని మహిళల సంక్షేమం లక్ష్యంగా, వారి పిల్లల భవిష్యత్తు బాగుండాలనే ఉద్దేశంతో పనిచేస్తున్నారన్నారు. ఇంత పెద్ద కార్యక్రమానికి సంబంధించి ఇప్పటివరకు కేవలం 521 ఫిర్యాదులు మాత్రమే అందడం కార్యక్రమం అమల్లో పారదర్శకత, నిజాయితీకి నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ప్రతి ఇంటిలో సంతోషం నింపాలని, 48 గంటల్లోనే బ్యాంకు ఖాతాలో నిధులు జమవుతున్నాయని వివరించారు. మరింత మెరుగైన సేవలందించే విధంగా స్థానిక గ్యాస్ కంపెనీలు, ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్తున్నామని అన్నారు. రాష్ట్రంలోని ప్రతి లబ్ధిదారునికి పథకం ద్వారా లబ్ధి చేకూరేలా కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళు_న్నామన్నారు.

అత్యంత పారదర్శకంగా పథకం అమలు: ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ కట్టెల పొయ్యితో వంట చేస్తూ మహిళలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి నాడు సీఎంగా ఉన్న చంద్రబాబు నాయుడు దీపం పథకాన్ని తీసుకొచ్చారన్నారు. ఇప్పుడు దీపం -2 పథకం ద్వారా 21 రోజుల్లోనే 50 లక్షల మందికి లబ్ధి చేకూరడం సంతోషంగా ఉందన్నారు. అతి తక్కువ ఫిర్యాదులు నమోదు కావడం ఈ పథకం అమలు పారదర్శకతకు నిదర్శనం అన్నారు.

## వైసీపీలో వాళ్లను వదలం

-మొదటిపేజీ తరువాయి

ఎన్ఆర్ఈజీఎస్‌లో కొత్తగా పనికోసం నమోదు చేసుకున్న వారికి జాబ్ కార్డులు 15 రోజుల్లోగా ఇవ్వడం జరుగుతుందని వివరించారు. అయిదు కిలోమీటర్లలోపు పనిని కలిపిస్తున్నామని అన్నారు.

**చర్యలు తీసుకుంటాం: డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్**

అసెంబ్లీలో సభ్యులు చెప్పిన విషయాలను నోట్ చేసుకున్నామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. రూ. 5400 కోట్ల రూపాయలు వేజ్, మెటీరియల్ కాంపొండ్‌తో నిధులు వచ్చాయన్నారు. జగన్ ప్రభుత్వం రూ.13వేల కోట్లు దారి మళ్లించిందని. ఈ అంశంపై లోతైన విచారణ చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. జాబ్ కార్డుల్లో అవకతవకలపై చర్యలు తప్పని సరిగా తీసుకుంటామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హెచ్చరించారు.

**వైసీపీ ప్రభుత్వంలో ఎన్ఆర్జీఈఏస్ సర్వనాశనం: ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు**

గ్రామీణ ప్రాంతంలో పేదల ప్రజల అభివృద్ధికి ఉపయోగపడే పథకం ఇదని తెలుగుదేశం అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. 70 నుంచి 80శాతం జాబ్ కార్డులు ఉన్నవారికి 100 దినాలు పనిని కల్పించాలని చెప్పారు. 10శాతం దాటి అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 100 రోజులు పని లభించలేదన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఎన్ఆర్జీఈఏస్‌ను సర్వనాశనం చేశారని ఆరోపించారు. చివరకు ఇందుకు సంబంధించిన వెబ్‌సైట్లను కూడా మూసివేశారని మండిపడ్డారు. అరటికి, కొబ్బరి, కొకొా, వక్కకు ఇస్తే పనిదినాలు పెరిగే అవకాశం ఉంటుందని వివరించారు.

# ఏపీ బ్రాండ్ దెబ్బతీశారు..

-మొదటిపేజీ తరువాయి

వ్యక్తం చేశారు. వాస్తవాలను పక్కనబెట్టి వాళ్లు నమ్మిన అవాస్తవాలను ప్రచారం చేశారని ఫైర్ అయ్యారు.బరితెగించి తప్పులు చేసి.. ఆ తప్పులను ఒప్పులుగా చిత్రీకరించారని అన్నారు.

**జగన్‌పై చర్యలు తీసుకోవాలి: విష్ణుకుమార్ రాజు**

బీజేపీ శాసనసభ పక్ష నేత విష్ణుకుమార్ రాజు షాకింగ్ కామెంట్స్ చేశారు. ప్రపంచంలో ఏ కుంభకోణం జరిగినా మాజీ సీఎం జగన్ పేరు వస్తుందని చెప్పారు. అమెరికాలో జగన్‌పై చార్జిషీట్ వేశారని..అందులో జగన్ పేరు ఉందన్నారు. గంగవరం, కృష్ణపట్నం పోర్టులో కూడా అదానికి వాటా ఇచ్చారని చెప్పారు. మాజీ సీఎం జగన్‌కు రూ.1750 కోట్లు ఇచ్చారని ఆరోపించారు. అమెరికా నుంచి చాలా మంది ఫోన్ చేసి జగన్ గురించి తనను అడుగుతున్నారని చెప్పారు. ఆయనపై చర్యలు తీసుకోవాలని జసీఎం చంద్రబాబును కోరారు.

ఇది ప్రజా సొమ్ము కావడంతో దీనిపై చర్యలు తీసుకోవాలన్నారు. చంద్రబాబు స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ఏమి చేయకపోయినా ఆయనను దీనిపై 53 రోజులు జైలో పెట్టారని చెప్పారు. చంద్రబాబు అక్రమ అరెస్ట్‌పై అందరం బాధపడ్డామన్నారు. జాతీయ, ప్రాంతీయ మీడియా దీనిపై ఘోషిస్తుందని చెప్పారు.జగన్ ఎవడబ్బ సొమ్మని రుషికొండపై ప్యాలెస్ నిర్మించారని ప్రశ్నించారు. దీనిపై చర్యలు తీసుకోవాలని అన్నారు.దీనిపై నిజానిజాలు తేల్చాల్సి అవసరం ఉందన్నారు. రాష్ట్ర పేరు ప్రతిష్టలు దెబ్బ తింటున్న మనం చేతులు ముడుచుకొంటే ఎలా అని ప్రశ్నించారు.దీనిపై రాష్ట్ర ప్రభుత్వం నుంచి కూడా మనం చర్యలు తీసుకోవల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.

దేశం అంతా, రాష్ట్రం అంతా, ప్రపంచం అంతా జగన్మోహన రెడ్డి పేరు తెలిసిపోయిందని ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు అన్నారు. ఇప్పటి వరకూ స్కామ్ జరిగితే రాష్ట్రానికే పరిమితం అనుకుంటే ఇప్పుడు ఆయన స్కామ్‌ల విషయంలో ఆయన స్కామ్ లీడర్ అయ్యారని విమర్శించారు. ఎక్కడ గంజాయి దొరికినా ఆ రూట్స్ అన్ని ఏపీలోవే అని చెప్పారు. ఏదో పెద్ద స్కామ్ కింద అభియోగాలు ఉండి అమెరికాలో ఓ ఆర్గనైజేషన్ ఎక్స్‌పోజ్ చేసిందన్నారు. అసలు జగన్ పేరు దానిలో ఉందా లేదా తెలుసుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు. రుషికొండలో రూ.450 కోట్లు అన్నారని.. దీనిలో రూ. 150 కోట్లు స్కామ్ ఉందని ఆరోపించారు. గంగవరం పోర్టులో ఏపీ ప్రభుత్వానికి 10.4 శాతం షేర్ ఉందని తెలిపారు. దాన్ని కూడా కేవలం రూ.651 కోట్లకు ఇచ్చేస్తే తన మనస్సు ఎంతో బాధపడిందన్నారు. అయితే ఆ షేర్ వ్యాల్యూ రూ.2000 కోట్లు ఉంటుందని ఐఏఎస్ శర్మ లేఖలు రాశారని గుర్తుచేశారు. ఆ కంపెనీ పేరు పెద్దపేరు చెబితే సమస్యలు వస్తాయన్నారు. ఏమీ లేకుండా చంద్రబాబు నాయుడును 53రోజులు అరెస్టు చేస్తే మనస్సు క్షోభించిందని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు వద్దకు రాకుండా మౌనంగా బాధపడిన వ్యక్తుల్లో తాము ఉన్నామని తెలిపారు. జగన్‌పై ఇంకా ఎన్నో విషయాల్లో చర్చించాల్సిన అవసరం ఉందని అన్నారు. అందుకే సీఎం చంద్రబాబును, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌లను కోరుతున్నానని అన్నారు. సపరేట్‌గా జగన్ అవినీతిని వెలికితీయడానికి మంత్రిపదవి ఇవ్వాలని చెప్పారు.అందరూ అడుగుతున్నారు జగన్ నీ ఫ్రెండ్ కదా అని... ఆయన నాకు ఫ్రెండ్ ఎలా అవుతారని ప్రశ్నించారు. ఆయనే బిల్లులు ఇవ్వకుండా తనను నాశనం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రజల డబ్బును జగన్ దోచేశారని మండిపడ్డారు. రాష్ట్రప్రభుత్వం ఈవ్యవహారంపై ప్రత్యేక దర్యాప్తు సంస్థతో విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని కోరారు. అమెరికాలో ఇంత జరిగితే కనీసం మాట కూడా మాట్లడకపోతే తప్పుడు సంకేతం వెళ్లే అవకాశం ఉందని అన్నారు.

**అంతర్జాతీయంగా జగన్ ఖ్యాతి: వసంత కృష్ణప్రసాద్**

అదానీ కుంభకోణంపై మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ సంచలన కామెంట్స్ చేశారు. ఒక్క ఛాన్స్ అంటే అందరం దగ్గరకు వెళ్లారని విమర్శించారు. జగన్ ఖ్యాతి అంతర్జాతీయంగా వెళ్లినందుకు వైసీపీ నేతలకు ముందుగా అభినందనలు తెలిపాలని ఎద్దేవా చేశారు.

# 'పవర్'ఫుల్ ప్రొటెక్టర్ ..'పవన్ కళ్యాణ్'

-మొదటిపేజీ తరువాయి

ఆంధ్రప్రదేశ్‌లో అనూహ్యంగా చోటు చేసుకున్న ఈ మార్పులపై మహిళాలోకం యావత్తూ హర్షం వ్యక్తం చేస్తున్నాయి. పవన్ కళ్యాణ్ లాంటి రక్షకుడు కూటమి ప్రభుత్వంలో ఉండటం తమ అదృష్టమని పలు సందర్భాల్లో అక్కచెల్లెమ్మలు చెబుతున్నారు.

**ఐదేళ్ళ కిందట భయానక పరిస్థితులు:**

గడచిన ఐదేళ్ళకాలంలో వైకాపా ప్రభుత్వం మహిళలు, చిన్నారుల అదృశ్యాలపై నిమ్మకు నీరెత్తినట్టు ఉండేది. ఇదే విషయంపై అప్పట్లో జనసేనాని పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో 30వేల మంది మహిళల అదృశ్యంపై తీవ్రస్థాయిలో పలు బహిరంగ సభల్లోనే ఆందోళన వ్యక్తం చేశారు. అయితే, అప్పట్లో వైకాపా నేతలు ఏమాత్రం పట్టించుకోకపోగా.. పవన్ మాటలను హాస్యాస్పదం చేసి కొట్టిపారేశారు. నిజానికి, అప్పట్లోనే అపహరణకు గురై కనిపించకుండా పోతున్న బాలికలు, మహిళలు వేల సంఖ్యలో ఉంటున్నారని జాతీయ నేరగణాంక సంస్థ (ఎన్సీఆర్బీ) నివేదికను కేంద్రం బహిర్గతం చేసింది. 2022లో అలాంటి 33,798 మంది బాలికల జాడ చిక్కలేదని దేశవ్యాప్త నివేదికలో ఆ సంస్థ వెల్లడించిం ది. దేశంలో ఎనిమిది నిమిషాలకు ఒక చిన్నారి తప్పిపోతున్నట్లు అంచనా వేసింది. అలాంటి అభాగ్యుల్లో 40శాతం మంది శాశ్వతంగా అదృశ్యమై పోతున్నారనడం ఆందోళనకర అంశం. ఇదే అంశాన్ని ఆనాడు పవన్ కళ్యాణ్ పట్టుకున్నారు.

**మార్పు తెస్తానని 'పవన్' ఆనాడే చెప్పారు:**

మానవ అక్రమ రవాణాను అడ్డుకోవడానికి ప్రభుత్వాలు గట్టి చర్యలకు పూనుకోవాలని.. అలాంటి ప్రభుత్వం స్థాపించి 'మార్పు' స్పష్టంగా చూపుతానని జనసేనాని పవన్ కళ్యాణ్ బహిరంగంగా చెప్పారు. చిన్నారుల అదృశ్యంపై ఫిర్యాదు వచ్చిన మరుక్షణమే ఎఫ్ఐఆర్ నమోదుచేసి దర్యాప్తు చేపట్టాలని సుప్రీంకోర్టు గతంలో పోలీసులను ఆదేశించింది. అయినాసరే, ఇటువంటి కేసుల నమోదులో నాటి సర్కారు హయాం పోలీసులు తాత్సారం చేశారు. విచారణ జాప్యమవుతుండటంతో పిల్లలు రాష్ట్రాలు, సరిహద్దులు దాటిపోయారు. ఇప్పుడు మరలా ఎన్డీఏ కూటమి సర్కారు రావడం... పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం కావడంతో పోలీసు వ్యవస్థను పూర్తి ప్రక్షాళన చేయించి మరీ మహిళల అదృశ్యం పై ఉరుకులు పరుగులు పెట్టించారు.

**భీమవరం, విజయవాడ కేసుల్లో 20మంది సేఫ్:**

పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో తొమ్మిది నెలల క్రితం యువతి మిస్సింగ్ కేసును డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాలతో పోలీసులు ఎట్టకేలకు ఛేధించారు. మనసు ఉంటే మార్గం ఉంటుందని మరోసారి ఏపీ పోలీసులు రుజువుచేశారాని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వారిని అభినందించారు. భీమవరానికి చెందిన దంపతులు తమ కుమార్తె 9 నెలల క్రితం అదృశ్యం అయ్యిందని, దీనికి సంబంధించి యువతి కనిపించకుండా పోయిన ప్రాంతం విజయవాడ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఉండడంతో మాచవరం పోలీసులకు ఫిర్యాదు చేశామని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ఫిర్యాదు చేశారు. గతంలో చాలా సార్లు పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదంటూ, మీరే ఎలాగైనా చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందచేశారు. తమ కూతురు ఎక్కడ ఉందో తెలుసుకోవాలంటూ పవన్ కళ్యాణ్ ఎదుట గుండెలవిసేలా విలపించారు. ఆ తల్లి బాదకు చలించిన పవన్ కళ్యాణ్ తక్షణం ఆ తల్లిదండ్రులు ఫిర్యాదు చేసిన మాచవరం సీఐతోనూ, విజయవాడ పోలీస్ కమిషనర్?తోనూ ఫోన్లో మాట్లాడారు. కేసుపై ప్రత్యేకంగా దృష్టి నిలిపి.. ఆ యువతి ఆచూకిని కునుగొనేందుకు విశ్వా ప్రయత్నాలు చేసారు. చివరకు జమ్మూలో ఉన్నట్లు ఆమె జాడను పోలీసులు కనిపెట్టారు. దీంతో ప్రత్యేక పోలీసు బృందం జమ్ము వెళ్లి యువతిని రాష్ట్రానికి తీసుకురావడంతో కథ సుఖాంతం అయ్యింది. అదేవిధంగా ఇటీవల కృష్ణా జిల్లా పోలీసులు సైతం మొత్తం 18 మంది ఆచూకీని ఏకకాలంలో గుర్తించి ఇళ్ళకు రప్పించారు. మంగళగిరి, కడప, అనంతపురం ప్రాంతా మహిళల వెదుకులాటలోనూ పోలీసులు సక్సెస్ అయ్యారు. మహిళలు, చిన్నారుల మిస్సింగ్ కేసుల దర్యాప్తు పురోగతిని హోం మంత్రిత్వ శాఖ సైతం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి అందజేస్తుంది.

**బాధితుల నోట షాకిచ్చే నిజాలు:**


పోలీసులు తీవ్ర కసరత్తుతో ఆచూకీని గుర్తించి వెనక్కి తెస్తుమ్మ బాధితులు తామెలా అదృశ్యమయ్యామో చెప్పారు. కొందరు వ్యక్తులు ముఠాలుగా ఏర్పడి పేదరికంలో మగ్గుతున్న మహిళలను ఉద్యోగం, ఉపాధి అవకాశాల పేరిట ఉచ్చులోకి దింపుతున్నారు. అభంశుభం తెలియని బాలికలను అపహరిస్తున్నా రు. తరువాత వీరిని వివిధ రాష్ట్రాలు, దేశాలకు తరలించి ఆటబొమ్మల్లా విక్రయిస్తున్నారు. వారిలో కొందరిని బలవంతంగా పడుపు వృత్తిలోకి నెడుతున్నారు. మరికొందరిని యాచకులుగా, బానిసలుగా మారుస్తున్నారు. పరిశ్రమలు, కర్మాగారాలు, ఇళ్లు, దుకాణాల్లో బలవంతపు చాకిరీలో తోస్తున్నారు. ఇంకొందరితో దోపిడిలు, దొంగతనాలు, స్మగ్లింగ్ వంటి అనైతిక కార్యక్రమాలు చేయిస్తున్నారు. బాలికలు, యువతులు, మహిళలతో నీలిచిత్రాలు తీస్తూ కోట్లకు పడగలెత్తుతున్నారని తెలుస్తోంది. సోషల్ మీడియా ప్రభావంతో ప్రేమ వలలో చిక్కి విలవిలాడుతున్న బాధితులెందరో ఉన్నారు. అదృశ్యమైన బిడ్డలు తిరిగి ఇళ్ళకు చేరుకునేప్పటికీ వారి తల్లిదండ్రుల కళ్లల్లో ఆనందం మాటల్లో చెప్పలేనిది. తమ బిడ్డల్ని తామ దరికి చేర్చిన 'పవన్కళ్యాణ్ కి వారంతా మనస్ఫూర్తిగా ధన్యవాదాలు చెప్పుకుంటున్నారు.

**ఇటీవల జనసేనాని ఏమన్నారంటే..:**

రాష్ట్రంలో మహిళల మిస్సింగ్ వ్యవహారంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తాజాగా స్పందించారు. ఏపీలో 30 వేలకు పైగా మహిళలు మిస్సయితే వైసీపీ ప్రభుత్వం ఏ చర్యలు తీసుకోలేదని, కనీసం ఒక ప్రకటన కూడా చేయలేదని పవన్ విమర్శలు గుప్పించారు. అయితే, తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత మహిళల భద్రతకు పెద్ద పీట వేస్తామని మాటిచ్చామని, అన్న మాట ప్రకారమే మార్పు తెచ్చామని పవన్ చెప్పారు.

**మహిళా రక్షణకు 'పవన్'దిశానిర్దేశం:**

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మహిళల భద్రత, రక్షణపై ప్రత్యేక దృష్టిసారించారు. ఆడబిడ్డల అదృశ్యంపై కేసులు నమోదైతే అశ్రద్ధ చేయవద్దని పలు సందర్భాల్లో పోలీసులను, హోం మంత్రిని సైతం కోరారు. ప్రజలు కూడా ధైర్యంగా ముందుకు వచ్చి ఎలాంటి ఇబ్బందులు, సమస్యలు ఉన్నా పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఫైల్ చేయాలన్నారు. వాటిపై పోలీసులు తక్షణం స్పందించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని మరోసారి పోలీసు శాఖకు కీలక ఆదేశాలు జారీ చేశారు. అక్రమ రవాణాకు మార్గాలుగా మారుతున్న రైల్వేస్టేషన్లు,



విమానాశ్రయాలు, నౌకాశ్రయాల దగ్గర తనిఖీ వ్యవస్థలను మెరుగుపరచాలి. ఆసుపత్రులు,ప్రయాణ ప్రాంగణాలతో పాటు పట్టణాలు, నగరాలలో

**విస్తృతంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలి.**

ఇటువంటి చర్యలతోనే పసిపిల్లలు అపహరించేవారిని, మానవ అక్రమ రవాణాకు పాల్పడే మూఠాలను కటకటాల్లోకి నెట్టడం సాధ్యపడుతుంది.



## తేజస్వనిని అభినందించిన ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 22)
రాష్ట్ర సృజనాత్మక, సంస్కృతి సమితి చైర్ పర్సన్‌గా పొడపాటి తేజస్వని అమరావతిలో శుక్రవారణ ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది. ఈ వేడుకకు హాజరైన ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు తేజస్వనికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# వెట్టిచాకిరి నుంచి చిన్నారులను రక్షించాలి


### జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 22)
వెట్టిచాకిరి (బాండెడ్ లేబర్) నుండి విడిపించడంతో పాటు బాధితులకు అవసరమైన పునరావాసము, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంపైనా సమానదృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా అన్నారు. శుక్రవారం ఆమె అధ్యక్షతన జిల్లాస్థాయి బాండెడ్ లేబర్ విజిలెన్స్ కమిటీ సమావేశం ప్రకాశం భవనంలో జరిగింది. 2014 తరువాత నూతన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తొలిసారిగా ప్రకాశం జిల్లాలోనే ఈ కమిటీ నియామకం జరిగింది. తొలిసారి జరిగిన ఈ కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ బాల్య వివాహరహిత, బాల కార్మిక రహిత ప్రకాశం జిల్లా ఆవిష్కరణ కోసం "బంగారు బాల్యం" కార్యక్రమాన్ని ప్రత్యేకంగా రూపొందించామన్నారు. బాల కార్మికులు లేకుండా చేస్తున్న ప్రయత్నాలలో భాగంగా బాండెడ్ లేబర్ పైనా దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. శ్రమదోపిడి, లైంగిక దోపిడీతోపాటు ఆర్థిక దోపిడీ కూడా ఈ వెట్టిచాకిరీలో ఉంటుందని ఆమె అన్నారు. కేవలం పెద్దలు మాత్రమే కాకుండా పిల్లలతోనూ వెట్టిచాకిరీ చేయిస్తున్న వారిపై పోలీసు కేసులు పెట్టి కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. వెట్టిచాకిరీ నిర్మూలనా చట్టం-1976 లోని నిబంధనలను కఠినంగా అమలు చేయాలని ఆమె స్పష్టం చేశారు. ఈ దిశగా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. వెట్టిచాకిరీ నుండి విడుదల పొందిన వారికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను కల్పించాల్సి ఉంటుందన్నారు. ఇందుకు అవసరమైన ఆధార్, ఓటరు ఐ.డి, ఉపాధిహామీ పథకం జాబ్ కార్డ్, తదితర సర్టిఫికెట్లు కూడా వారికి మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వెట్టిచాకిరీ జరగకుండా చూడడంతోపాటు బాధితులకు చట్ట ప్రకారం దక్కాల్సిన ప్రయోజనాలు అందేలా చూడాలని, విముక్తి అనంతరం వారి జీవన స్థితిగతులను నిరంతరం పరిశీలిస్తూ ఉండాలని చెప్పారు. స్వర్ణాంధ్ర విజన్లో భాగంగా 2047 నాటికి పేదరికంలేని ప్రకాశం జిల్లా ఆవిష్కృతమయ్యేలా తమ శాఖల పరిధిలోనూ, సమిష్టిగానూ స్వచ్ఛంద సంస్థల సహకారంతో అధికారులు కృషి చేయాలని కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ గాయత్రీ దేవి, ఒంగోలు డి.ఎస్.పి. ఆర్.శ్రీనివాసరావు, ఒంగోలు ఆర్.డి.ఓ. లక్ష్మీ ప్రసన్న, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మా నాయక్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి జగన్నాధరావు, డి.ఈ.ఓ. కిరణ్ కుమార్, డి.ఎస్.ఓ. పద్మశ్రీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు అర్చన, ఇన్చార్జి డి.ఎం. హెచ్.ఓ. పద్మజ, డి.ఆర్.డి.ఏ. పి.డి. వసుంధర, డి.సి.పి.ఓ. దినేష్ కుమార్, సి.డబ్ల్యు.సి. సభ్యురాలు నీలిమ, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఆర్. సునీల్ కుమార్ (సార్డ్స్), ప్రియాంక, శ్యామ్ (ఇంటర్నేషనల్ జెస్టిస్ మిషన్), ఇతర అధికారులు పాల్గొన్నారు.



## అసెంబ్లీ అంచనా కమిటీ సభ్యునిగా ఎమ్మెల్యే కందుల



(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, నవంబర్ 22)
పబ్లిక్ అకౌంట్స్ కమిటీ (పిఎసి) ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ, అంచనాల కమిటీ కౌంటింగ్ ప్రక్రియ శుక్రవారం ముగిసింది. ఈ సందర్భంగా ఎన్నికల కమిటీ కొత్త కమిటీ సభ్యులను అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ అకౌంట్స్ (పిఎసి) నూతన ఛైర్మన్‌గా జనసేన ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల్లో కూటమి నేతలు పోటీలో పాల్గొని ఓట్లు వేయగా తగిన సంఖ్యాబలం లేదని చెబుతూ సాంప్రదాయానికి విరుద్ధంగా కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ఆరోపిస్తూ వైసీపీ ఎన్నికలను బాయ్‌కాట్ చేసింది. పబ్లిక్ అకౌంట్స్ కమిటీ (పిఎసి) సభ్యులుగా నక్కా ఆనంద్‌బాబు, అరిమిల్లి రాధాకృష్ణ, ముత్తుముల అశోక్‌రెడ్డి, బూర్ల రామాంజనేయులు, జయనాగేశ్వరరెడ్డి, లలిత కుమారి, శ్రీరాం రాజగోపాల్, పులపర్తి రామాంజనేయులు, విష్ణుకుమార్ రాజు. అంచనాల కమిటీ సభ్యులుగా భూమా అఖిల ప్రియ, బండారు సత్యానందరావు, వేగుళ్ళ జోగేశ్వరరావు, కందుల నారాయణరెడ్డి, మద్దిపాటి వెంకటరాజు, పార్థసారథి, సునీల్ కుమార్, ఏలూరి సాంబశివరావు, నిమ్మక జయకృష్ణ, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ సభ్యులుగా ఆనందరావు, ఈశ్వరరావు, గిడ్డి సత్యనారాయణ, గౌతు శిరీష, కూన రవికుమార్, కుమార్ రాజా, బేబి నాయణ, తెనాలి శ్రావణ్ కుమార్, వసంతకృష్ణప్రసాద్‌లు ఎంపికయ్యారు. కాగా నూతన సభ్యులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు లు ప్రత్యేకంగా అభినందించారు. ప్రకాశం జిల్లాకు చెందిన కందుల నారాయణరెడ్డికి అసెంబ్లీ అంచనాల కమిటీలో సభ్యునిగా అవకాశం దక్కింది. కందుల నారాయణరెడ్డి 2009లో మార్కాపురం టిడిపి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆ తర్వాత ఈ ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో మార్కాపురం ఎమ్మెల్యేగా గెలుపొంది రెండో సారి అసెంబ్లీలో అడుగు పెట్టారు. పార్టీ కట్టుబాట్లకు విలువ ఇచ్చే వ్యక్తిగా మొదటి నుంచి కందుల నారాయణరెడ్డికి మంచి పేరుంది. దీనికి తోడు మార్కాపురం జిల్లా ఏర్పాటు కోసం ఆమరణనిరాహారదీక్ష చేసి పార్టీలో మైలేజీ పెంచుకున్నారు. వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం కోసం ప్రతిపక్ష ఎమ్మెల్యేగా నారాయణరెడ్డి చేసిన పాదయాత్ర నారాయణరెడ్డికి మైలేజీ పెంచడంతో పాటు పశ్చిమ ప్రకాశంలోని మార్కాపురం, గిద్దలూరు, కనిగిరి నియోజకవర్గాల్లో టీడీపీకి జవసత్వాలు వచ్చేలా చేసింది. ఈ క్రమంలో అధిష్టానం నారాయణరెడ్డిని గుర్తించి అసెంబ్లీ అంచనాల కమిటీ సభ్యునిగా అవకాశం ఇచ్చింది. అసెంబ్లీ అంచనాల కమిటీకి విశేషమైన అధికారాలున్నాయి. అభివృద్ధి కార్యక్రమాలపై ఈ కమిటీ ప్రత్యేక దృష్టి పెట్టనుంది. జరిగిన, జరగబోతున్న కార్యక్రమాల్లో వైఫల్యాలు, పెండింగ్‌లో ఉండటాలు, పూర్తి కావటాలు, తదితర పనులను స్వయంగా అసెంబ్లీ అంచనాల కమిటీ పర్యవేక్షించడంతో పాటు అంచనాలను సైతం సిద్ధం చేయనుంది. ఇటువంటి ప్రతిష్టాత్మకమైన కమిటీలో నారాయణరెడ్డికి అవకాశం దక్కడం పట్ల నియోజకవర్గంలోని టీడీపీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ పార్టీ అధిష్టానం ఎలాంటి బాధ్యతను అప్పగించినా ఒక సైనికుని వలె పని చేసి పార్టీ ప్రతిష్టత పెంపొందించేందుకు కృషి చేస్తానన్నారు. తనను ఈ కమిటీలో సభ్యునిగా ఎంపిక చేసినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లకు రుణపడి ఉంటానని తెలిపారు.

## ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘాల డిజిటలైజేషన్ ప్రక్రియను పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 22)
జిల్లాలో ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘాల డిజిటలైజేషన్ ప్రక్రియను ఈ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, పిడిసిసి బ్యాంకు అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలక్రిష్ణతో కలసి టంగుటూరు మండలం, కొణిజేడు ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘంలో చేపట్టిన డిజిటలైజేషన్ ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించి, వివరాలను అడిగి తెలుసుకున్నారు. కంప్యూటరీకరణ ప్రాజెక్టుకు సంబంధించిన ఎఫ్‌హెచ్‌ఆర్, ఎఫ్‌విఆర్, సైట్ ప్రిపరేషన్, హార్డ్‌వేర్ పరికరాలు మరియు ఇన్‌స్టాలేషన్, డిసిటి డేటా (సభ్యత్వం, డిపాజిట్లు, భూమి, పెట్టుబడులు, రుణాలు), డిసిటి సైన్ ఆఫ్, టి 8 సర్టిఫికేట్ , ప్రీ మైగ్రేషన్ ప్రాసెస్, సొసైటీ ట్రైల్ బ్యాలెన్స్, టి 12 సర్టిఫికేట్ తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పిఏసిఎస్‌ల కంప్యూటరీకరణను ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు. ఈ నెలాఖరు నాటికి జిల్లాలో ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘాల డిజిటలైజేషన్ ప్రక్రియను పూర్తి చేసి డిసెంబరు నుంచి లావాదేవీలన్నీ కంప్యూటర్ ద్వారానే జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఈఓ బిందు ప్రత్యూష, పిడిసిసి బ్యాంకు ఎజిఎం సుభాని, బ్రాంచ్ మేనేజర్, తదితరులు పాల్గొన్నారు.





# బెల్ట్ దుకాణాలపై దాడులు



(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, నవంబర్ 22)
సింగరాయకొండ పోలీసులు దాడులు ముమ్మరం చేశారు. మండలంలో ఒకేరోజు 80 బెల్ట్ దుకాణాలపై తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో మద్యం విక్రాలు, బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న పలువురిని అదుపులో తీసుకున్నట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు సింగరాయకొండ సిఐ హజరత్తయ్య పర్యవేక్షణలో ఈ తనిఖీలు నిర్వహించినట్లు ఎస్సై మహేంద్రా తెలిపారు. మండల పరిధిలోని వ్యక్తులు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన, బెల్ట్ షాపులు, అక్రమ మధ్య విక్రయాలు నిర్వహించిన సహించేది లేదని హెచ్చరించారు. మండల ప్రజలు తమ పరిసరాలలో ఎవరైనా ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే నేరుగా తనను సంప్రదించాలని ఎస్సై మహేంద్రా అన్నారు. శుక్రవారం నిర్వహించిన దాడులలో.. ఏఎస్ఐ మహబూబ్ బాషా, హెడ్ కానిస్టేబుల్ షాకీర్, రమేష్, సుమన్, విజయ్, తిరుపతి స్వామి పాల్గొన్నారు.





## పోగొట్టుకున్న బ్యాగు బాధితునికి అప్పగింత




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 22)
పోగొట్టుకున్న బ్యాగును బాధితునికి అప్పగించిన సంఘటన శుక్రవారం జరిగింది. వివరాల్లోకి వెళితే దేవతూ శ్రీనివాస్ వైద్యం కోసం బెంగళూరు వెళ్తూ రంగారాయుడు చెరువు వద్ద ఆటో ఎక్కి ముంగమూరు రోడ్లో దిగి ఆటోలో ఉన్న మూడు బ్యాగుల్లో రెండు బ్యాగులు మాత్రమే దించుకోవడం జరిగింది. ఒక బ్యాగు మర్చిపోవడంతో ఆటో వెళ్లిపోవడం జరిగింది. అతను వైద్యం కోసం ఉంచుకున్న లక్ష రూపాయలు నగదు, ఇంటి తాళాలు ఇతర డాక్యుమెంట్లు సదరు బ్యాగులో ఉన్నాయి. ఈ విషయాన్ని వెంటనే శ్రీనివాస్ తాలూకా పోలీసులకు చెప్పగా తాలూకా పోలీసులు ఆటో ట్రేస్ చేసి ఆటోలో ఉన్న బ్యాగును బాధితునికి అప్పగించారు. దీంతో బాధితుడు శ్రీనివాస్ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆవుల వెంకట సుబ్బారెడ్డి దంపతులకు సత్కారం



(షణ్ముఖ వెలుగు, పొదిలి, నవంబర్ 22)
ఎస్వికెపి కాలేజ్ ఎదురుగా మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ వారు ఈ నెల 25న చేస్తున్న భవన శంకుస్థాపనకు స్థల దాతలు అయిన ఓబులక్కపల్లి సర్పంచ్ ఆవుల వెంకట సుబ్బారెడ్డిని ఆహ్వానితునిగా స్వాగతిస్తూ శుక్రవారం ఆవుల వెంకట సుబ్బారెడ్డి దంపతులను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన పొదిలి మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మువ్వల పార్థసారథి, కల్లం సుబ్బారెడ్డి, యలమందారెడ్డి, యక్కలి శేషగిరిరావు, సామంతపూడి నాగేశ్వరరావు, సోమిశెట్టి చిరంజీవి, తానికొండ వెంకట్రావు, ముని వెంకట రమణయ్య (సిద్ధాంతి), జి శ్రీను, పొదిలి మానవతా కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రావణి వెంకటేశ్వర్లు, సతీమణి విజయ గౌరిలకు సన్మానం



(షణ్ముఖ వెలుగు, పొదిలి, నవంబర్ 22)
ఎస్వికెపి కాలేజ్ ఎదురుగా మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ వారు ఈ నెల 25న చేస్తున్న భవన శంకుస్థాపనకు స్థల దాతలు అయిన శ్రావణి వెంకటేశ్వర్లు సతీమణి విజయ గౌరిలను ఆహ్వానితులుగా స్వాగతిస్తూ, శుక్రవారం శ్రావణి వెంకటేశ్వర్లు ఇంటిదగ్గర వారి దంపతులను పొదిలి మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మువ్వల పార్థసారథి,కల్లెం సుబ్బారెడ్డి ,యలమందా రెడ్డి, యక్కలి శేషగిరిరావు, సామంతపూడి నాగేశ్వరరావు, సోమిశెట్టి చిరంజీవి, తానికొండ వెంకట్రావు, రమణయ్య పంతులు, జి శ్రీను, పొదిలి మానవతా కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సనాతన ధర్మమా... సామాజిక న్యాయమా సదస్సును విజయవంతం చేయండి



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, నవంబర్ 22)
సనాతన ధర్మమా సామాజిక న్యాయమా సదస్సు శనివారం ఉదయం 10 గంటలకు ఒంగోలులోని మల్లయ్య లింగం భవన్ నందు నిర్వహిస్తున్న సదస్సును విజయవంతం చేయాలని దళిత హక్కుల పోరాట సమితి ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి పందిటి మోహన్ కోరారు. శుక్రవారం కనిగిరిలో ఆయన మాట్లాడుతూ నేడు సమాజంలో అనేక అవాంతరాలు ఏర్పడుతున్నాయని ధర్మం పేరుతో ప్రజలను విచ్ఛిన్నం చేస్తున్నారని ప్రజల మధ్య విభేదాలను సృష్టించి రాజకీయ పార్టీలు పబ్బం గడుపుకుంటున్నాయని అన్నారు . శనివారం జరిగే ఈ సదస్సుకు దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి కరవది సుబ్బారావు సాహితీ వాది, సాహితీ విమర్శకులు ముత్తేవి రవీంద్రనాథ్, సామాజిక హక్కుల వేదిక జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ, విచ్చేసి సనాతన పేరుతో జరుగుతున్న ఈ రాజకీయ స్వార్ధపరులకు తెలియచెప్పేందుకు ఈ సదస్సుకు మేధావులు, ఉద్యోగులు, బహుజనులు, ప్రజా సంఘాలు విరివిగా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు

### ఎస్ఐ టి కిషోర్ బాబు



(షణ్ముఖ వెలుగు, పామూరు, నవంబర్ 22)
అక్రమ మద్యం నిల్వ ఉంచి బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని పామూరు సబ్ ఇన్స్పెక్టర్ టి కిషోర్ హెచ్చరించారు. పామూరు మండలంలోని ఇనిమెర్లలో బెల్ట్ షాప్ నిర్వహిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని అతని వద్ద నుంచి 15 మద్యం (180 ఎంఎల్) బాటిళ్ల ను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో ఎక్కడైనా అక్రమ మద్యం నిల్వ ఉంచిన, గంజాయి, మత్తు పదార్థాలు వినియోగించిన, విక్రయించిన పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు.

## అవినీతిలో జగన్ గ్లోబల్ స్టార్

### సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 22)
వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి అవినీతి అంతర్జాతీయ స్థాయికి చేరిందని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆరోపించారు. ఆయన శుక్రవారం పత్రిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అవినీతికి పాల్పడంలో ఆయన ఓ గ్లోబల్ స్టార్ అని ఎద్దేవాచేశారు. అటువంటి అవినీతిపరుడు నీతి నిజాయితీగా పరిపాలిస్తున్న నారా చంద్రబాబునాయుడు విమర్శించడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. ఎండిఏ కూటమి ప్రభుత్వంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నిర్వహించి ప్రజా పరిపాలన సక్రమంగా జరుగుతోందన్నారు.

## పొడపాటి తేజస్విని కలిసిన దామచర్ల సత్య



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 22)
విజయవాడలోని హరిత బెన్మ్ పార్క్ నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత, సంస్కృతి కమిషన్ చైర్మన్‌గా శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమెను ప్రమాణస్వీకరణ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## వెలుగు అక్రమాల ఆరోపణలపై విచారణ



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 22)
ప్రజా సమస్యల పరిష్కార వేదికలు రాపూర్ మండలం వెలుగు శాఖలో అక్రమాల జరుగుతున్నాయన్న ఆరోపణలపై జిల్లా కలెక్టర్ ఆనంద్ ఆదేశాలతో డిఆర్డిఏ పీడి నాగరాజు కుమారి 9 మంది సభ్యులతో కూడిన విచారణ కమిటీ ఏర్పాటు చేశారు. అవి విచారణ కమిటీ 2019 నుంచి దుర్వినియోగమైన నిధులను నివేదిక రూపంలో ఆ కమిటీ కలెక్టర్‌కు అందజేయనుంది.

## ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల తనిఖీ





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 22)
ఒంగోలు నగరంలోని మామిడిపాలెంలో గల ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల (ఇవీఎం) గోదాములను జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు శుక్రవారం ఉదయం తనిఖీ చేశారు. గోదాములకు వేసిన సీళ్లను పరిశీలించి సంబంధిత రిజిస్టర్ లో సంతకం చేశారు. అక్కడి భద్రతా ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ హెచ్ సెక్షన్ సూపరింటిండెంట్ రాజ్యలక్ష్మి, ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల వలన జరిగే అనార్థాలపై అవగాహన







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 22)

విద్యార్థులకు గుడ్, బ్యాడ్ టచ్, మాదక ద్రవ్యాల వలన జరిగే అనార్థాలు, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నియమాలపై విస్తృత అవగాహన కల్పించారు. ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ అధికారులు, సిబ్బంది శుక్రవారం పలు పాఠశాలు, కళాశాలల్లోని విద్యార్థులకు గుడ్ టచ్ , బ్యాడ్ టచ్, లైంగిక వేధింపులు, మాదక ద్రవ్యాల వినియోగం వలన జరిగే అనార్థాలు, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నియమాలపై , డయల్ 100/112 సేవల గురించి అవగాహన కల్పించడం జరిగింది. ముఖ్యంగా విద్యార్థినులకు గుడ్ టచ్ , బ్యాడ్ టచ్ మధ్య తేడా తెలుసుకోవడం, అనుమానాస్పద వ్యక్తులు, వారి వ్యవహారశైలిని గుర్తించడం, స్వీయ రక్షణ, మహిళలపై జరుగుతున్న నేరాలు, ఈవ్ టీజింగ్, ప్రేమ పేరుతో జరిగే మోసలపట్ల మరియు చట్టాలపై కూడా అవగాహన కల్పించారు. సెల్ ఫోన్లకు, ఆకర్షణ ప్రేమ ప్రభావాలకు దూరంగా ఉండి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. పిల్లలు స్మార్ట్ ఫోన్లలో సోషల్ మీడియా వినియోగిస్తున్న సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరణ ఇచ్చారు. ఫేక్ ఎస్ఎంఎస్ లు, ఓటీపీ మోసాలు, బ్యాంకు నుండి అని ఫోన్లు, వాట్సప్‌ల ద్వారా వచ్చే ఫేక్ లింక్స్, ఫేక్ లోన్ యాప్స్, మీ కేవైసీ పెండింగ్ అని జరిగే మోసాలు, డిజిటల్ అరెస్ట్ అనగా పోలీస్, సిబిఐ, వివిధ ఉన్నత శాఖల అధికారులంటూ ఫోన్ చేసి డబ్బులు వసూలు చేయడం వంటి ఇతర సైబర్ మోసాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఒకవేళ సైబర్ క్రైమ్ లో బాధితులయితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 ఫిర్యాదు చేసి తగిన వివరాలు తెలపడం ద్వారా కొంతమేర నష్టపోయిన డబ్బును తిరిగి పొందచ్చని తెలపడం జరిగింది. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే శారీరక, మానసిక అనర్థాలు, విద్య మరియు భవిష్యత్తు గురించి వివరించారు. వ్యసనాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. కావున మాదకద్రవ్యాలు మీ దరి చేరకుండా స్మార్ట్ గా వ్యవరించాలన్నారు. గంజాయి లాంటి డ్రగ్స్ రవాణా చేసినా, అమ్మినా, సేవించినా కేసులు నమోదు చేయబడతాయని, ఒకసారి డ్రగ్ కేసుల్లో పట్టుబడి పోలీసు రికార్డ్స్ లో పేరు నమోదయ్యితే భవిష్యత్తులో ఉద్యోగాలు పొందలేరని, విద్యార్థులు క్రమ శిక్షణతో బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. ప్రతిరోజు జరుగుతున్న యాక్సిడెంట్లు గురించి, తీసుకోవాల్సిన జాగ్రత్తలు పాటించాల్సిన నియమాలు, ఇన్సూరెన్సు, రహదారులపై హెల్మెట్ , సీటు బెల్ట్ ధరించడం, ట్రాఫిక్ సిగ్నల్స్‌ను గౌరవించడం వంటి అనేక ముఖ్యమైన రోడ్డు భద్రతా, ట్రాఫిక్ నియమాలు గురించి విద్యార్థులకు వివరించారు. ఏదైనా అత్యవసర సమయంలో పోలీసు వారి సహాయం పొందాలంటే అటువంటి సమయంలో సమీపంలోని పోలీస్ స్టేషన్ కు లేదా డయల్ 100, 112 కు కాల్ చేయడం ద్వారా సత్వర సహాయం అందుతుందని తెలిపారు.

## మీ విజయానికి చిరునామా బేయర్



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, నవంబర్ 22)

నియోజకవర్గ పరిధిలోని దోర్నాల మండలం బొమ్మలాపురం గ్రామంలో సాక్షాత్తు సేద్యం చేసే రైతులు చేత ఆవిష్కరించబడిన బేయర్ కంపెనీ వారి ఆధ్వర్యంలో శుక్రవారం రైతు అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో మిర్చి పంటలో వచ్చే చీడ పిడలు తెగుళ్ళ వాటిపై తీసుకోవలసిన యాజమాన్య పద్ధతులు గురించి బేయర్ కంపెనీ సెల్స్ ఆఫీసర్ కార్తీక్ రెడ్డి రైతులకు వివరించారు. అలాగే రైతుల సమక్షంలో బేయర్ కంపిణీ వారి నూతన ప్రొడక్ట్ మకవ్ లాంచింగ్ ప్రోగ్రాం జరిగింది. ఈ కార్యక్రమంలో బేయర్ కాంపిణి సెల్స్ ఆఫీసర్ కార్తీక్ రెడ్డి, సుపర్ వైజర్ అల్లావుద్దీన్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ ప్రోడక్ట్ మీ పంటని ఎటువంటి తెగులనైనా ఎదుర్కొని మీ పంటని కాపాడటమే మా లక్ష్యంగా మేము వేస్తున్న అడుగు అన్నారు.

## అక్రమంగా మద్యం అమ్మితే ఖబర్దార్



(షణ్ముఖ వెలుగు, కంభం, నవంబర్ 22)

మండలంలోని తురిమెళ్ళ గ్రామంలో కంభం ఎస్ఐ నరసింహారావు పలు మద్యం దుకాణాలు తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎవరైనా అక్రమంగా మద్యం అమ్మినా తరలించినా నేరమని అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కేసులు నమోదు చేస్తామని ఇక్కడ కొందరు అక్రమంగా మద్యం అమ్ముతున్నారని తెలిసిందని అలాంటి వారి తాట తెస్తామని మద్యం దుకాణా దారులను అక్రమ మద్యందారులను వార్కింగ్ ఇచ్చారు.చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించే వారిని వదిలిపెట్టమని వారిమీద కేసులు పెట్టి శిక్ష పడేలాగా చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమ మద్యం పట్టివేత




(షణ్ముఖ వెలుగు, కంభం, నవంబర్ 22)

మండలంలోని లింగాపురం గ్రామంలో అక్రమ మద్యం అమ్ముతున్నారన్న సమాచారంతో కంభం ఎస్ఐ నరసింహారావు దాడులు జరిపారు. ఈ దాడుల్లో అక్రమ మద్యం అమ్ముతున్న ఓ వ్యక్తి వద్ద నుండి 8(180ఎమ్ఎల్) కోటర్ బాటిళ్లను స్వాధీనం చేసుకొని ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎవరైనా అక్రమంగా మద్యం అమ్మినా తరలించినా చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేసినా నేరమని అలాంటి వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## మద్యం బెల్ట్ షాపు నిర్వాహకులపై బైండోవర్ కేసులు నమోదు

కంభం ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్

నలుగురి పై బైండోవర్ కేసులు నమోదు



(షణ్ముఖ వెలుగు, కంభం, నవంబర్ 22)

బేస్తవారిపేట మండలంలో గల గ్రామాలలో బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న ఇద్దరు వ్యక్తులు, ఇద్దరు మహిళలను బేస్తవారిపేట ఎమ్మార్వో వద్ద రెండు సంవత్సరాలకు రూ.2,00,000లకు ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కొండారెడ్డి బైండోవర్ కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ కొండారెడ్డి మాట్లాడుతూ ఎవరైనా బెల్ట్ షాపులు నిర్వహించినా, అక్రమంగా మద్యం తరలించినా, అక్రమంగా మద్యం కలిగి ఉన్నా, అమ్మినా ప్రొహిబిషన్, ఎక్సైజ్ వారికి వెంటనే సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అన్నారు.

## నిత్యవసర సరుకులకు ప్రత్యేక కేంద్రం ఏర్పాటు

జాయింట్ కలెక్టర్ కె కార్తీక్



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 22)

సరసమైన ధరలకు నిత్యావసర సరుకులను వినియోగ దారులకు అందించేందుకు ప్రతి మండలంలో ప్రత్యేక కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ కె కార్తీక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని ఎస్ ఆర్ శంకరన్ హాల్లో జిల్లా స్థాయి ధరల నియంత్రణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎంపిక చేసిన కేంద్రాల్లో, రైతు బజార్లలో పామాయిల్ ప్యాకెట్‌ను రూ.110 లకే వినియోగదారులకు అందించాలన్నారు. పారదర్శకత కోసం ఈ ధరలను సూచించే స్పష్టమైన బోర్డు ఉండేలా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం సరసమైన ధరలకు అందిస్తున్న నిత్యావసర సరుకులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం నిర్దేశించిన ధరకు పామాయిల్ అమ్మకపోతే, అలాంటి వ్యాపారులపై కఠిన చర్యలు తప్పవన్నారు. అంతేకాకుండా ప్రభుత్వం తయారుచేసిన ప్రత్యేక యాప్ లో హోల్ సేల్ షాపుల్లోని నిల్వలను నమోదు చేయాలన్నారు. అదేవిధంగా రైతు బజార్లలో నాణ్యమైన ఉల్లిపాయలు కిలో 35 రూపాయలకే అందిస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నార. అదేవిధంగా ధరల నియంత్రణ కమిటీ సమావేశంను తరచుగా నిర్వహించాలని నిర్ణయించామన్నారు. అలాగే ధరల నియంత్రణ సెల్ ను కొత్తగా ఏర్పాటు చేసామని, ప్రతిరోజూ ఒక హోల్ సేల్, ముగ్గురు రిటైల్ వ్యాపారస్తుల నుండి ధరల వివరాలు సేకరించి నివేదిక పంపాలన్నారు. ఈ సమావేశంలో డీఎస్ఓ వెంకటరమణ, మార్కెటింగ్ శాఖ ఏడి అనిత, పౌరసరఫరాల డి ఎం నరసింహారావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సత్యవాణి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సుబ్బారెడ్డి, వివిధ ఆయిల్ వ్యాపారస్తులు, రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

## 26న అంబేద్కర్ రాజ్యాంగ ఆమోద దినోత్సవం జరపాలి

దళిత నేత నీలం నాగేంద్రం డిమాండ్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 22)



ఈ నెల 26న అంబేద్కర్ రాజ్యాంగ ఆమోద దినోత్సవం జరపాలని ప్రభుత్వాన్ని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రం డిమాండ్ చేసారు. శుక్రవారం తన కార్యాలయంలో నీలం నాగేంద్రం విలేకరుల తో మాట్లాడారు. సరిగ్గా 75 సంవత్సరాల క్రితం 1949 నవంబర్ 26 న అంబేద్కర్ రాజ్యాంగాన్ని అప్పటి భారత ప్రభుత్వం ఆమోదించిందన్నారు.బ్రిటిష్ పాలనలో 200ల ఏళ్ళు బానిస బతుకులు బతికిన భారత దేశాన్ని పరిపాలించటానికి అంబేద్కర్ రాజ్యాంగం తప్పనిసరి అయ్యిందన్నారు. ఆనాటి ప్రధాని నెహ్రు సర్దార్ వల్లభాయ్ పటేల్,మౌలానా ఆజాద్ లాంటి వారికి అంబేద్కర్ తన రాజ్యాంగం ముసయిదా అందించారన్నారు.విభిన్న భాషలో సంంస్కృతులు, కులాలు, మతాలు, ప్రాంతాలు కలిగిన భారత దేశాన్ని పరిపాలించడానికి అనుకూలమైన రాజ్యాంగాన్ని అంబేద్కర్ రూపొందించారన్నారు. ప్రపంచ దేశాల రాజ్యాంగాలను అవుపాసన పట్టి భారత రాజ్యాంగాన్ని అంబేద్కర్ రచించడాన్ని విదేశీ రాజ్యాంగ నిపుణులు కూడా మెచ్చుకున్నరన్నారు.2సంవత్సరాల 11 నెలల 18 రోజుల్లో అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని పూర్తిచేసారన్నారు. ఈ అంబేద్కర్ రాజ్యాంగ ఆమోదించిన 2 నెలలకు అంటే జనవరి 26 1950వ సంవత్సరం అమల్లోకి వచ్చిందన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజును రిపబ్లిక్ డే లేదా భారత గణతంత్ర దినోత్సవం గా భారత దేశ ప్రభుత్వం దేశమంతా ఉత్సవాలు జరుపుతుందన్నారు.2016 లో మొట్టమొదటిసారిగా మోడీ ప్రభుత్వం అంబేద్కర్ రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని గుర్తించి దేశ వ్యాప్తంగా జరుగుతుంధన్నారు.కావున కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో నవంబర్ 26 తేదీన 75వ రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలన్నారు.దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రం డిమాండ్ చేసారు.

## గోమాత పూజిస్తే సకలదేవతలను పూజించినట్లే

## జనసేన నేత కంది రవిశంకర్

గోమాత సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో

రవి ప్రియ మాల్‌లో గోపూజా కార్యక్రమం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 22)



విశ్వమాత సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో ఒంగోలు రవి ప్రియ మాల్ ఆవరణలో గోపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. జనసేన జిల్లా నాయకులు రవిశంకర్ గ్రూప్ చైర్మన్ కందిరవిశంకర్ గోపూజ కార్యక్రమంలో పాల్గొని జరిపించారు. కమ్మిశెట్టి వెంకటరత్నదీప్,కమ్మిశెట్టి లక్ష్మీ ఆధ్వర్యంలో జరిగిన ఈ గోపూజ కార్యక్రమం శాస్త్రృక్తంగా జరిపించారు. ఈ సందర్భంగా కందిరవి శంకర్ మాట్లాడుతూ గోమాత సకల దేవతల స్వరూపమని అలాంటి గోమాతను పూజిస్తే సమస్త దేవతా మూర్తులను పూజించి నట్లేనని పేర్కొన్నారు. ఆవు అత్యంత శ్రేష్టకరమైనది అతి పవిత్రమైనదని అటువంటి గోమాతను ప్రతి ఒక్కరు పూజిస్తే సకల సౌఖ్యాలు శుభాలు కలుగుతాయని చెప్పారు. విశ్వ మాత సర్వీస్ సొసైటీ వారు గోపూజ కార్యక్రమాన్ని తన ద్వారా నిర్వహించడం అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇమ్మడిశెట్టి శ్రీనివాసరావు,చనపతి రాంబాబు , వరదా నాగేశ్వరరావు,కేవీఎల్ నరసింహారావు, తిరుమల శెట్టి వెంకట్రావు, కాసానివాసు, మారేపల్లి సూర్య కుమారి, కొల్లా హనుమంతరావు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.






## ఘనంగా తూర్పు వీధి కోదండ రామాలయం తృతీయ వార్షికోత్సవం

(షణ్ముఖ వెలుగు, పామూరు, నవంబర్ 22)



పామూరు పట్టణంలోని తూర్పు వీధి నందు గల కోదండ రామాలయం నిర్మాణం జరుపుకుని మూడు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈనెల 23వ తేదీ మొదలుకొని 25 వరకు అనగా శని , ఆది, సోమ మూడు రోజులు విశేష పూజలు హెూమాలు , అభిషేకాలు జరుపబడును. ప్రతి రోజు ఉదయం మొదలు సాయంత్రం వరకు పూజా కార్యక్రమంలో జరుగుతుందన్నారు. మూడు రోజులు సోమవారము శాంతి కళ్యాణం, అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు మహా అన్నదానం కార్యక్రమం జరుగుతుందన్నారు. సాయంత్రం స్వామివారి గ్రామోత్సవం అత్యంత వైభవంగా జరుగుతుందన్నారు. పట్టణ ప్రజలు, తూర్పు వీధి యువకులు భక్తులు పాల్గొనవలని కమిటీ వారు కోరారు.



# షెడ్యూల్డ్ తరగతుల సమస్యలపై ప్రత్యేక దృష్టి

## జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్







(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 22)

శుక్రవారం విడవలూరు మండలం పార్లపల్లి ఎస్ టీ కాలనీ, కొడవలూరు మండలం నార్త్ రాజుపాలెం ఎస్టి కాలనీ అధికారులతో కలసి సందర్శించారు. అనంతరం అసోసియేషన్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎస్టీ మహిళల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ ముఖ్యంగా ఎస్టీలకు అవసరమైన ఆధార్, ఉపాధి హామీ ,గృహ నిర్మాణ సమస్యలపై ప్రత్యేక దృష్టిపెట్టి త్వరగా పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. ఆదివాసి దినోత్సవ కార్యక్రమంలో కొంతమంది ఎస్టి నాయకులు ముఖ్యంగా యానాదులు ఎదుర్కొంటున్న సమస్యలు తన దృష్టికి తీసుకువచ్చారని కలెక్టర్ తెలిపారు. గత రెండు మూడు నెలలుగా ఎస్ టి లకు ఆధార్ కార్డులు, బర్త్ సర్టిఫికెట్లు అందించే అంశాలను సమీక్ష చేస్తూ అధికారులకు ఆదేశాలిస్తున్నామన్నారు. రెండు వేల మందికి ఆధార్ కార్డులు అందించాలని అనుకున్నామని అయితే అడ్డంకులు ఎదుర్కొంటూ ఇప్పటివరకు రెండు వందల మందికి ఇవ్వడం జరిగిందని అన్నారు. అలాగే ఎస్టీ కుటుంబాలకు ఇళ్ల స్థలాల కేటాయింపు ఇళ్ళ నిర్మాణం చేపట్టడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఆధార్ కార్డులు ఉన్న వారందరికీ జాబ్ కార్డులు అందించి ఉపాధి హామీ పనులు కల్పిస్తామన్నారు. ఉపాధి హామీ పనులపై ఆసక్తి ఉన్న పేద ఎస్టీలు ఉపాధి పనులకు వెళ్లాలని కలెక్టర్ సూచించారు. ఉపాధి హామీలు వంద రోజులు పనులు పొందే అవకాశం ఉందన్నారు. ఆ ప్రకార వంద రోజులలో సుమారు 20 వేల వరకు ఆదాయం వస్తుందన్నారు.ఎండిఓలు, తాసిల్దార్లు వీఆర్వో గ్రామ కార్యదర్శి సమిష్టిగా ఎస్టీల సమస్యలు పరిష్కరించడానికి చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. రెవిన్యూ, గృహ నిర్మాణ శాఖ అధికారులు వారికి అవసరమైన భూములు గుర్తించి ఇళ్ల నిర్మాణం చేపట్టడానికి చర్యలు తీసుకోవాలని ఆర్డిఓ, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. ఐటిడిఏ అధికారులు, ఇతర శాఖల అధికారులు సమన్వయంతో ఎస్టీల సమస్యలు పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. జల జీవన్ మిషన్లో ప్రతి ఇంటికి రాబోయే ఒక సంవత్సరంలో కుళాయి కనెక్షన్ ఇస్తామని కలెక్టర్ అన్నారు. ఎస్టీలలో అక్షరజ్ఞానం లేనివారు కనీసం చదవడం రాయడం నేర్చుకోవాలని కలెక్టర్ కోరారు. పార్లపల్లి ఎస్టీ కాలనీలో వారి ఇళ్లకు వెళ్లి సమస్యలను కలెక్టర్ తెలుసుకున్నారు. ఒకే ఇంటిలో రెండు మూడు కుటుంబాలు నివసిస్తున్నామని, తమ పిల్లలకు ఇళ్ల స్థలాలు ,ఇల్లు నిర్మించి ఇవ్వాలని , ఎక్కడ ఇల్లు ఇస్తే అక్కడికి వెళ్లి పోతామని కలెక్టర్ కు తెలిపారు.. ప్రభుత్వం ఇచ్చిన లేఔట్ లో ఖాళీలు ఉంటే వీరికి కేటాయించాలని, ఇళ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. చాలామందికి ఆధార్ కార్డులు, జాబ్ కార్డులు లేవని, స్మశాన వాటిక కావాలని, తాగునీటి సమస్య ఉందని కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. ప్రభుత్వానికి చెందిన కొంత భూమి ఉందని అయితే ఆక్రమణలో ఉందని తెలపడంతో కలెక్టర్ ఆక్రమణ తొలగించి స్మశాన వాటికకు కేటాయించాలని సూచించారు .ఎస్టీ కాలనీలో సమస్యల పట్ల కలెక్టర్ స్పందిస్తూ త్రాగునీటి సమస్య పరిష్కారానికి సత్వరమే సింటెక్స్ ట్యాంక్ ఏర్పాటు చేసి నీరు అందించాలని, కామన్ టాయిలెట్ ఏర్పాటు చేయిస్తామని, వీధి దీపాలు ఏర్పాటు చేస్తామని వారికి తెలిపారు. నార్త్ రాజుపాలెం వినాయక ఎస్టీ కాలనీలో కలెక్టర్ పర్యటించారు.తమకు త్రాగునీటి వసతి లేదని, కాలువ నీరు వాడుకుంటున్నామని తెలపడంతోరాజు పాలెం నుండి పైప్ లైన్ ఎక్స్టెండ్ చేసి ట్యాంక్ ఏర్పాటు చేయాలని %=ఔా% అధికారులు ఆదేశించారు. పిల్లలను అంగన్వాడికి పంపించాలని సూచించారు.తాము ఉంటున్న గుడిసెల్లో విష పురుగులు వస్తున్నాయని, తమకు ఇల్లు నిర్మించి ఇవ్వాలని కలెక్టర్ ను కోరారు. ఇళ్ల నిర్మాణంలో ఎస్టీల అభిప్రాయాలను తెలుసుకుని ఇళ్ల నిర్మాణం చేపట్టాలని పిడి హౌసింగ్ వేణుగోపాల్‌కు సూచించారు. సమస్యల పరిష్కారం కేవలం కలెక్టర్ వల్లే కాదని, స్థానికంగా ఉండే తాసిల్దార్ ,ఎంపీడీవో, వీఆర్వో ,గ్రామ కార్యదర్శి ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ సూచించారు. ఏ ఆర్ డి సంస్థ నేత బషీర్ గిరిజనుల సమస్యలను కలెక్టర్కు వివరించి వినతి పత్రాలు అందజేశారు. ఈ పర్యటనలో ఆర్డీవో వంశీకృష్ణ, హౌసింగ్ పీడీ వేణుగోపాల్, ఐటీడీఏ పీవో పరిమళ, గృహ నిర్మాణ సంస్థ డి ఈ వెంకటేశ్వరరావు, ఆయా మండల తహసీల్దార్లు, ఎంపీడీవోలు,మండల అధ్యక్షురాలుగాలి జ్యోతి,సర్పంచ్ సుప్రియ, వివిధ శాఖల అధికారులు, స్థానిక నాయకులువెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## మొక్కలు నాటండి పర్యావరణాన్ని పరిరక్షించండి

### జార్జి ఇంజనీరింగ్ కళాశాలలో మొక్కలు నాటుతున్న ప్రిన్సిపాల్

### మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహణ





(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, నవంబర్ 22)

స్థానిక డాక్టర్ శ్యామ్యూల్ జార్జ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్సిసి వింగ్ 186 ఆధ్యర్యంలో నవంబర్ 24 ఎన్సిసి దినోత్సవము సందర్భముగా శుక్రవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల లేడీస్ హాస్టల్ ప్రాంగణం లో ఎన్సిసి కేడర్స్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమం లో ప్రిన్సిపాల్ డాక్టర్ రాజబాబు, డీన్ అకాడమిక్స్ డాక్టర్ మస్తాన్యయ్య మొక్కలు నాటి పర్యావరణ కాలుష్యము తగ్గించాలి అంటే మొక్కలు నాటాలి అని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం కు ఎన్సిసి, ఏఎన్ఓ కెప్టెన్ అనిల్ నేతృత్రం వహించారు. రేపు ఎల్లుండి కూడా ఎన్సిసి 34 ఆంధ్ర బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ ఆదేశాల మేరకు వివిధ రకాలైన కార్యక్రమాలు నిర్వించనున్నట్లు ఏఎన్ఓ తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ రాజబాబు, అకడమిక్ డీన్ డాక్టర్ మస్తానయ్య, వివిధ విభాగాధిపతులు, అధ్యాపక అధ్యపకేతర సిబ్బందితోపాటు ఎన్సిసి , విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## బహిరంగ వేలంలో భారీ ఆదాయం

### రూ.30,500 పలికిన 11వ షాపు





(షణ్ముఖ వెలుగు, పామూరు, నవంబర్ 22)

పామూరు పట్టణంలో వెలసి ఉన్న శ్రీ వల్లి సమేత భుజంగేశ్వర స్వామి, శ్రీ మదన వేణుగోపాలస్వామి దేవస్థానమునకు సంబంధించి ఒక్కొక్క షాపునకు శుక్రవారం ఉదయం 10 గంటలకు దేవస్థానం ఆవరణలో ఇన్స్పెక్టర్ జి ఏ సత్యనారాయణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ కందుకూరు వారి సమక్షంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి శ్రీగిరి రాజు నరసింహ బాబు చే బహిరంగ వేలం పాటలు నిర్వహించగా భుజంగేశ్వర స్వామి షాపు నెంబర్ 11నకు అద్దె నెల ఒక్కింటికి 30,500 చొప్పున వేలంపాటలో పాలపర్తి వెంకటేశ్వర్లు దక్కించుకోవడం జరిగింది. శ్రీ మదన వేణుగోపాల స్వామి దేవస్థానం నకు చెందిన షాపు నెల ఒక్కింటి అద్దె 5000 చొప్పున గోపాల్ డ్రెస్సెస్ కొత్త హరినారాయణ వేలంపాటలో దక్కించుకున్నారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ అధికారులు మాట్లాడుతూ వేలం పాటలో షాపులు దక్కించుకున్న వారు ప్రతినెల క్రమం తప్పకుండా అద్దె చెల్లించి ఆలయాల అభివృద్ధికి సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు వ్యాపారస్తులు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## ఎరువుల షాపును ఆకస్మిక తనికి చేసిన అధికారులు



(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, నవంబర్ 22)

మండలంలోని పుచ్చకాయల పల్లి గ్రామంలో గల శ్రీ వీరాంజనేయ ఎరువుల దుకాణంపై మార్కాపురం సహాయ వ్యవసాయ సంచాలకులు డి బాలాజీ నాయక్ ఆధ్వర్యంలో ఆకస్మిక తనికి చేయగా కోరమండల్ లిమిటెడ్ 15:15:15 లను స్టాక్ రిజిస్టర్ లో ఎంట్రీ చేయకుండా అమ్మకాలు జరపడం గమనించడం జరిగినది. అదేవిధంగా కోరమండల్ 28: 28:0 స్టాక్ రిజిస్టర్ లో ఉన్న బ్యాలెన్స్ ఎరువులు షాప్ నందు లేదని గమనించడం జరిగినది అదేవిధంగా షాప్ లోని పలు రకాలు అయిన మెగ్నీషియం మాక్స్ 25 ఐ6బాగ్స్ -8400, ఎరిస్ అగ్రో 41ఐ2500-1,02,500, అదేవిధంగా 15:15:15 లు కోరమండల్ 10: 26: 26 లను అగ్రో పొటాష్ ఈ విధంగా షాప్ నందు మొత్తం 1,65,700 విలువ గల మందులను స్టాప్ సేల్స్ ఇవ్వడం జరిగింది. అంతే గాక షాప్ నందు షాప్ బోర్డు, స్టాక్ బోర్డు ఏ విధంగా ధరల పట్టిక కూడా లేకుండా గమనించారు.. అదేవిధంగా గుంట గ్రామంలోని శివశంకర ఏజెన్సీస్ నందు స్టాక్ బోర్డు, ధరల పట్టిక సరిగా లేనందున షాపులో విలువైన చెరువులను స్టార్ట్ సేల్స్ ఇవ్వడం సహా వ్యవసాయ సంచాలకులు మాట్లాడుతూ ఈ విధంగా నిర్లక్ష్యంగా షాపు బోర్డు గాని ధరల పట్టిక గాని లేనందున దుకాణదారుల్ని హెచ్చరిస్తూ రైతులకు తప్పనిసరిగా పురుగుమందులు బలం మందులు ఏ యొక్క వస్తువులు కొనుక్కున్నా కూడా బిల్లు తప్పనిసరిగా ఇవ్వాలని సూచించారు. అదే విధంగా రైతులు పురుగు మందుల దుకాణం బయో మందులు ఉన్నప్పుడు ఖచ్చితంగా బిల్లు ఇవ్వాలని కేవలం ప్రభుత్వం ద్వారా అమలు పొందినటువంటి జి1,2,3 గుర్తింపుగల బయోమందులనే దుకాణదారులు విక్రయించాలని హెచ్చరించారు. రైతులతో మాట్లాడుతూ రైతులు మీరు ఏ విధమైన మందులు కొనుగోలు చేసిన బిల్లు తప్పనిసరిగా దుకాణదారుల నుండి పొందాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు మార్కాపురం డి బాలాజీ నాయక్, మండల వ్యవసాయ అధికారిని కే బుజ్జిబాయి, తర్లుపాడు మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, పుచ్చకాయలపల్లి తోకపల్లి వ్యవసాయ సహాయకులు దుకాణ డీలర్, రైతులు పాల్గొన్నారు.

## బైకు దొంగలకు జైలు శిక్ష

(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, నవంబర్ 22)

కనిగిరి పట్టణానికి చెందిన దూదేకుల సిద్దయ్య, పూవాడి కోటేశ్వరరావుల మోటార్ సైకిళ్లు దొంగిలించబడివి. వారు ఇరువురు కనిగిరి పోలీస్ స్టేషన్‌లో మా మోటార్ సైకిళ్ళు దొంగతనం చేశారని ఫిర్యాదు చేశారు.కనిగిరి ఎస్ ఐ కేసు నమోదు చేసి ధర్యాప్తు చేసి కనిగిరి మండలం చాకిరాల గ్రామానికి చెందిన మల్లెల కొండారెడ్డి,వినుకొండ పట్టణానికి చెందిన పసుమర్తి లక్ష్మీనారాయణలు మోటార్ సైకిళ్ళు దొంగిలించినట్లుగా గుర్తించారు. వారిపై కనిగిరి పోలీస్ స్టేషన్లో రెండు కేసులు నమోదై ఉన్నాయి.ఛార్జి సీటు దాకాలుచేసి కోర్టులో హాజరుపరిచగా విచారణ అనంతరం ఒక్కొక్కరికి ఒక్కొక్క కేసులో నాలుగు నెలలు జైలు శిక్ష ఒక్కొక్కరికి 100 రూపాయలు జరిమానా విధిస్తూ కనిగిరి జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ న్యాయమూర్తి కె.భరత్ చంద్ర తీర్పునిచ్చారు.ఈ కేసులో స్వాధీనం పరచుకున్న మోటార్ సైకిళ్లను వాహన యజమానులకు అదజేయవలసినదిగా పోలీస్ వారికి తెలియజేసారు.

## ఉండవల్లికి శుభాకాంక్షలు తెలిపిన ఎరిక్షన్‌బాబు

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, నవంబర్ 22)

విజయవాడలో మాదిగ కార్పొరేషన్ చైర్ పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించిన ఉండవల్లి శ్రీదేవికి శుక్రవారం యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్ బాబు శుభాకాంక్షలు తెలిపారు.



## జర్మనీలో గుండెపోటుతో ఉదయగిరి యువకుడు మృతి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 22)

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరుకు జిల్లా ఉదయగిరికి చెందిన ఉపేందర్ రెడ్డి అనే యువకుడు జర్మనీలో సాఫ్ట్వేర్ ఇంజనీర్‌గా ఉద్యోగం చేస్తున్నాడు అతని కుటుంబ సభ్యులు గురువారం నుంచి ఫోన్ చేయగా, ఫోను కలవకపోవడంతో శుక్రవారం అతడి స్నేహితులకి కాల్ చేశారు. అతను గుండెపోటుతో చనిపోయాడని వార్త తెలియడంతో కుటుంబ సభ్యులు శోకసముద్రంలో మునిగిపోయారు.



## 68వ బౌద్ధ దమ్మ దీక్ష ఉత్సవం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 22)

బోధిసత్వ బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు 1956 అక్టోబర్ 14న నాగపూర్ దీక్ష భూమి వద్ద 6లక్షల మంది తన అనుయాయులతో దమ్మ దీక్ష తీసుకుని భారతదేశానికి బౌద్ధమే శరణ్యం అని మార్గం చూపారు. అదే స్ఫూర్తితో బాబా సాహెబ్ అంబేద్కర్ తానే స్వయంగా స్థాపించిన ది బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా ప్రకాశం జిల్లా శాఖ, ఆంధ్రప్రదేశ్ వారు సంయుక్తంగా భారతదేశాన్ని ప్రబుద్ధ భారత్ ను సాధించే దిశగా అడుగులు వేస్తూ నిర్వహిస్తున్నటువంటి 68వ బౌద్ధ దమ్మ దీక్ష ఉత్సవాన్ని 24-11-2024(ఆదివారం)న ఉదయం 9 గంటల నుంచి ఒంగోలులోని అంబేద్కర్ భవన్ వద్ద ఘనంగా నిర్వహించడం జరుగుతూ ఉంది. ఈ కార్యక్రమానికి జాతీయస్థాయి వక్తలతో సహా రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి బుద్ధిష్టులు,అంబేద్కర్ వాదులు వందలాదిగా పాల్గొంటారు. కావున ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఉన్నటువంటి ప్రజానీకం ఈ కార్యక్రమానికి వందలాదిగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని డెస్క్‌టాప్ చేయవలసిందిగా ది బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా ప్రకాశం జిల్లా అధ్యక్షులు ఈ.మహేష్ నాగ పిలుపునిచ్చారు.

## కోవూరు నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్న ప్రశాంతిరెడ్డి

### - ప్రభుత్వ నిధులతో పాటు సొంత నిధులతో అభివృద్ధి, సంక్షేమం - జన్మదిన సందర్భంగా భగవంతుని ఆశీస్సులతో

### ఆమె మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

(షణ్ముఖ వెలుగు, చేజర్ల, నవంబర్ 22)

కోవూరు ఎమ్మెల్యే, టిటిడి పాలకమండలి సభ్యులు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి జన్మదిన సందర్భంగా నెల్లూరులోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి బీసీ (ముదిరాజ్) సాధికార సమితి కన్వీనర్ పీఎల్ రావు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జరిగిన జన్మదిన వేడుకల్లో నుడా ఛైర్మెన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డితో కలిసి పాల్గొని కేక్ కట్ చేశారు. తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ప్రత్యక్ష రాజకీయాలలోకి రాక మునుపే విపీఆర్ సహకారంతో పెద్ద ఎత్తున ధార్మిక కార్యక్రమాలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో కోవూరు నియోజకవర్గం నుండి పోటీ చేసి కోవూరు చరిత్రలో ఎన్నడూలేని మెజారిటీతో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఎమ్మెల్యేగా ఎన్నికయిన తరువాత నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారు. ప్రభుత్వ నిధులతో పాటు,తన సొంత నిధులు వెచ్చించి అనేక అభివృధి కార్యక్రమాలను చేపడుతున్నారు. రైతాంగ కోసం తన సొంత నిధులతో రెండు మిషన్లు కొనుగోలు చేసి నియోజకవర్గంలోని ఇరిగేషన్ కాలువల్లో పూడిక తీయించారు. నియోజకవర్గంలో ఉన్న పేద ప్రజలకు అన్ని విధాలుగా అండగా ఉంటూ వారికి తగిన సహాయం చేస్తున్నారు. ఎమ్మెల్యే హోదాలో తొలి జన్మదినం జరుపుకుంటున్న ప్రశాంతిరెడ్డికి భగవంతుడు ఆయు ఆరోగ్యాలు సిరి సంపదలు ప్రసాదించాలని, రాజకీయంగా మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటూ ఆమె కు ఈ సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, బిజెపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.







## యస్‌యస్‌ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువుల పంపిణి



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, నవంబర్ 22)
యర్రగొండపాలెం పట్టణంలోని ఉట్ల స్థంభాల వీధిలో నివాసం ఉంటున్నా నిరుపేద వృద్ధురాలుకు యస్‌యస్‌ఆర్ ట్రస్టు చేయూత అందించింది. ఈ సందర్భంగా ట్రస్టు అధ్యక్షులు కంచి బాలసుబ్రమణ్యం మాట్లాడుతు సమాజంలోని నిరుపేద వితంతు వికలాంగులకు తమ ట్రస్టు ద్వారా నిత్యం సహాయ సహకారాలు అందిస్తున్నామని ప్రతి ఒక్కరు తమవంతుగా అనాధలను అభాగ్యులను ఆదుకోవాలనికోరారు. నేడు అనేక మంది అనుకొని పరిస్థితుల కారణంగా ఆనాధలుగా మారి కుటుంభం నడవడమే కష్టంగా మారిందని నాలుగు చేతులు కలిస్తే పదిమందికి సహాయ సహకారాలు అందించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో మనం రూరల్ డెవలప్ మెంట్ సోసైటి అధ్యక్షులు సయ్యద్ షాబీర్ హుసేన్, పాత్రికేయ మిత్రులు కె కృపాదానం, బిట్టు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి

### సిఐ భీమానాయక్







(షణ్ముఖ వెలుగు, పామూరు, నవంబర్ 22)
సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ భీమా నాయక్ పేర్కొన్నారు. ఈ మేరకు పామూరు పట్టణంలో కళాశాల విద్యార్థులతో కలిసి గంజాయి డ్రగ్స్ మహిళలపై అగ్రైత్యాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు అనంతరం సీఐ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సెల్ ఫోన్లో వచ్చే మెసేజ్లను నమ్మి మోసపోవద్దని అలాగే ఓటీపీలు అడిగితే చెప్పొద్దని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ కిషోర్ బాబు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## గంజాయి, మాదక ద్రవ్యాల నియంత్రణ పై విద్యార్థులకు అవగాహన సదస్సు



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 22)
మండల కేంద్రమైన ఉలవపాడు పోలీస్ స్టేషన్ ఎస్ఐ కె.. అంకమ్మ శుక్రవారం జి వి ఎస్ ఎం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఉలవపాడు నందు నెల్లూరు జిల్లా ఎస్పీ ఉత్తర్వులు మేరకు సదరు కళాశాల నందు విద్యార్థులకు గంజాయి ,మాదక ద్రవ్యాల నియంత్రణ పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సదరు కార్యక్రమంలో భాగంగా ఎస్ఐ విద్యార్థులకు గంజాయి, వివిధ రకాల డ్రగ్స్ గురించి తెలిపి వాటి వలన కలిగే నష్టాల గురించి తెలియజేసినారు. అంతేకాక జూదము, బెట్టింగ్ యాప్ ల గురించి, సోషల్ మీడియా గురించి వాటి వలన కలిగి నష్టాల గురించి, తీసుకోవలసిన జాగ్రత్తల గురించి విద్యార్థులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉలవపాడు పోలీస్ స్టేషన్ సిబ్బంది, కాలేజీ యాజమాన్యం పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియమ నిబంధనతో ఆటోలు నడుపుకోవాలి

### ఎస్ఐ పి చౌడయ్య



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, నవంబర్ 22)
యర్రగొండపాలెం మండల కేంద్రంలో కొలుకుల రూట్ ఆటో వర్కర్స్ యూనియన్ ఏర్పాటు చేసుకొని ఈరోజు యూనియన్ బోర్డు, జెండాను ఎర్రగొండపాలెం మండల ఎస్సై సిఐటియు జిల్లా కార్యదర్శి డీకేఎం రఫీ, బోర్డును ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జెండాను ఎగురు వేయడం జరిగింది. ఎస్సై మాట్లాడుతూ ట్రాఫిక్ నియమ నిబంధనతో ఆటో నడుపుకోవాలని యూనిఫామ్ లైసెన్సులు కచ్చితంగా ఉండాలని, ఓవర్ లోడ్ తో ప్రయాణాలు చేయవద్దని మద్యం సేవించి ఆటోలు ఎవరు నడపవద్దని ఆటో కార్మికులకు తెలియజేయడం జరిగింది. సిఐటియు జిల్లా కార్యదర్శి డి కె రఫీ మాట్లాడుతూ ఆటో కార్మికులకు జీవితాలకు భద్రత లేదని ప్రమాదాల జరిగితే కుటుంబాలు వీధిపాలవుతున్నాయని, ప్రభుత్వం వెంటనే ఆటో కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని బోర్డు ద్వారా కార్మికులను ఆదుకోవాలని ఆయన అన్నారు. ప్రభుత్వం చలానాలను తగ్గించాలని అన్నారు. వాహన మిత్రను ఆటో కార్మికులకు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాశక్తి మండల విలేఖరి షేక్ వలి సాహెబ్, సిఐటియు నాయకులు టి సత్యనారాయణ, వెంకటేశం, సిఐటియు పుల్లలచెరువు మండల కార్యదర్శి బొజ్జ వెంకటేశ్వర్లు, ఆటో యూనియన్ నాయకులు ముండ్ల వెంకటయ్య, రామాంజనేయులు, బుజ్జి మౌలాలి, ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# డిసెంబర్ 22న పీవీ రావు విగ్రహావిష్కరణ



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 22)
కందుకూరు నియోజకవర్గంలో దళిత సంఘాల కార్యాలయంలో మాల మహానాడు రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు పివి రావు విగ్రహావిష్కరణ కరపత్రాన్ని ఆవిష్కరించిన ఏబీఎంఎస్ గౌరవ సలహాదారులు పాలేటి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకాశం జిల్లా ఒంగోలులోనే కలెక్టర్ ఆఫీస్ ఎదురుగా మాల జాతి కోసం తన ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా పోరాడి ఢిల్లీలో చనిపోయిన పివి రావుని స్మరించుకుంటూ ఒంగోలులోని వచ్చేనెల డిసెంబర్ 22న మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు దాసరి శివాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేయటం అభినందనీయమని ఈ విగ్రహానికి ప్రారంభోగులుగా పివి రావు సతీమణి ప్రమీల విచ్చేస్తుందని ఆంధ్ర, తెలంగాణ,కు తమిళనాడుకు ,చెందిన మాల ఉద్యమకారులంతా విచ్చేసి ఈ యొక్క కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసినదిగా శుక్రవారం నాడు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో, అంబేద్కర్ యువజన సంఘ సీనియర్ నాయకులు, పల్నాటి చెన్నయ్య , వీర బ్రహ్మయ్య , మెండ నరసింహ, తలారి బ్రహ్మయ్య మేడికొండ మధు వసంతరావు ఏం రమేష్ మి డసల మాధవ మాల మహానాడు కందుకూరు నియోజకవర్గం చనమాల శ్రీధర్, మాల మహాసభ కార్యదర్శి, పాలేటి కోటి , బండి భగత్, గోడపాటి బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ నాయకుల సమావేశం







(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 22)
మాజీ ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్‌రెడ్డి, పార్టీ నాయకుల పై సోషల్ మీడియా వేదికగా తెలుగుదేశం కార్యకర్తలు పెడుతున్న అనుచిత పోస్టులపై జిల్లా పార్టీ అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ ముఖ్య నాయకులు , కార్యకర్తలు కలిసి వెళ్లి ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఆనం అరుణమ్మ, మాజీ ఎమ్మెల్యే కిల్లివేటి సంజీవయ్య, రూరల్ వైసీపీ ఇన్చార్జి ఆనం విజయ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర మైనారిటీ కార్యదర్శి మహమ్మద్ ఖలీల్ అహ్మద్, మాజీ ఎండీసీసీబీ అధ్యక్షులు కామిరెడ్డి సత్య నారాయణరెడ్డి తదితర పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో కలసి పాల్గొన్నారు. వీరితో పాటు 29వ డివిజన్ కార్పొరేటర్ షేక్ సత్తార్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాశం శ్రీనివాస్, ఏసునాయుడు, చెన్నారెడ్డి నవీన్ కుమార్ రెడ్డి, మంగళపూడి శ్రీకాంత్ రెడ్డి, బోయిల్ల ఆదిరెడ్డి, అయిరెడ్డి సుబ్బారెడ్డి, వైసీపీ ముస్లిం మైనార్టీ నాయకులు ఆలీ, రావూఫ్, జాకిర్, చంద్రారెడ్డి, ప్రదీప్, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హింసకు వ్యతిరేకంగా పక్షోత్సవాలు జయప్రదం చేయండి

### ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి పిలుపు




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 22)
సమాజంలో రోజురోజుకు మహిళలు పై పెరుగుతున్న హింసకు వ్యతిరేకంగా నవంబర్ 25 అంతర్జాతీయ హింసా వ్యతిరేక దినోత్సవం నుండి డిసెంబర్ 10 మానవ హక్కుల దినోత్సవం వరకు పక్షం రోజులపాటు హింసకు వ్యతిరేకంగా జరిగే ప్రచార ఉద్యమాన్ని జయప్రదం చేయాలని ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో ఐద్వా నిర్వహించిన ప్రెస్ మీట్‌లో రమాదేవి మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో మహిళలపై చిన్నారులపై జరుగుతున్న ఘోరాలు, క్రైమ్ రేటు విపరీతంగా పెరుగుతుందని అన్నారు. దేశంలో ఏదో ఒక మూల ప్రతి నిమిషం ఒక అగాయిత్యం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రం మద్యం మత్తుపదార్థాలకు నిలయంగా మారిందని, అత్యాచారాలు దాడులు, దౌర్జన్యాలు పెరిగేందుకు ఇవి దారి తీస్తున్నాయని, మద్యం, మత్తు పదార్థాలు నిషేధించి హింసను అరికట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నవంబర్ 25 నుండి డిసెంబర్ 10 వరకు అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రచార ఉద్యమాన్ని మహిళలపై హింసను వ్యతిరేకించేటువంటి వారందరూ బలపరచాలని, భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకులు ఎన్. మాలతి, జి. ఆదిలక్ష్మి, కే. రాజేశ్వరి, బి. పెద్ద గోవిందమ్మ, పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి


### మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫూర్

(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, నవంబర్ 22)
మారుతున్న వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ సూచించారు. పట్టణంలోని ఎన్జీవో కాలనీలో శుక్రవారం నిర్వహించిన డ్రై డే ఫ్రైడే కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బందితో కలిసి మున్సిపల్ చైర్మన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలకు సేజనలు వ్యాధులపై ఆయన అవగాహన కల్పించారు. ఇళ్లలో, పరిసర ప్రాంతాల్లో నీరు ఎక్కువ రోజులు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, నీటి నిల్వలు వల్ల దోమలు వృద్ధి చెందుతాయన్నారు. దోమ కాటు వల్ల డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు సంభవించే అవకాశం ఉందని, ఇళ్లను ,పరిశీల ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అదేవిధంగా ప్రస్తుతం జ్వరాలపై జరుగుతున్న సర్వే కార్యక్రమాన్ని వైద్య ఆరోగ్య సిబ్బంది పక్కగా చేపట్టాలని, జ్వరం వంటి లక్షణాలు ఉంటే అర్బన్ ఫ్యామిలీ హెల్త్ సెంటర్లు, లేదా కనిగిరి ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో జ్వర పీడితులు చికిత్స పొందే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సచివాలయ శానిటేషన్ సెక్రటరీ షేక్ రహమతుల్లా, ఆశ వర్కర్ షేక్ హర్షియా, తదితరులు పాల్గొన్నారు.



# ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తుల సమస్యలు పరిష్కరించాలి

### ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 22)
గిరిజన గురుకుల సంక్షేమ పాఠశాలలో పనిచేస్తున్న 1600 మందికి పైగా ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తుల సమస్యల గురించి గిరిజన శాఖ మంత్రిని ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి శాసనమండలిలో ప్రశ్నించారు. ఏ ఒక్క వ్యవస్థలో ఉపాధ్యాయులు ఔట్సోర్సింగ్ పద్ధతిలో లేరు.. ఒక్క గిరిజన సంక్షేమ శాఖలోనే 2017 లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం అవుట్సోర్సింగ్‌లో చేర్చారు. దీని కారణంగా వీరు గత ప్రభుత్వంలో జీతాలు పెంచడానికి వీరికి సపరేట్ క్యాటగిరి లేనందున ఇబ్బందులు వచ్చాయి. గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉపాధ్యాయులందరినీ కాంట్రాక్ట్ పద్ధతిలోకి మార్చి మినిమం టైం స్కేల్ ఇవ్వడంతోపాటు అందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని.. 2024 డీఎస్సీలో ఈ టీచర్లను వేకెన్సీ చూపే ఆలోచన విరమించుకోవాలని కోరారు. ఇందుకు సంబంధించి మంత్రి పాక్షికంగా సమాధానం చెబుతూ.. తప్పకుండా జీతాలు పెంపు గురించి ఆలోచిస్తామని చెప్పారు. ఈ సందర్బంగా చంద్ర శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఈ విషయంపై గిరిజన సంక్షేమ పాఠశాలల ఔట్ సోర్సింగ్ టీచర్లకు అండగా నిలబడి అన్ని రకాలుగా పోరాడుతామని తెలిపారు.

## వైఎస్ జగన్‌ను కలిసిన కుట్టు బోయిన



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 22)
మాజీ ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్‌రెడ్డిని తాడేపల్లిలోని ఆయన నివాసం వద్ద శుక్రవారం వైసీపీ సీనియర్ నాయకులు కుట్టుబోయిన కోటియాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఒంగోలులో జరుగుతున్న పలు రాజకీయ వ్యవహారాల పై జగన్ దృష్టికి తీసుకెళ్ళారు.

# మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం






(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 22)

మండల కేంద్రమైన ఉలవపాడు మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు శుక్రవారం ఎంపీడీవో ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పశు సంవర్ధక శాఖ అధికారి మాట్లాడుతూ గేదెలకు వాటి మేతకు ఇబ్బంది అయితే 10 సెంట్లు నుండి 50 సెంట్లు వరకు గడ్డి పెంపకానికి సిద్ధంగా ఉన్నవాళు ఉపాధి హామీ పథకం కింద వారికి భరోసా కల్పించడం జరుగుతుంది. 10 సెంట్లు గడ్డి పెంచుకుంటే రూ.6,600, 20 సెంట్లు రూ.13,700, 30 సెంట్లు రూ.20,000, 40 సెంట్లలో రూ.25,000, 50 సెంట్లు 33 వేల వరకు ఇవ్వడం జరుగుతుంది. ప్రజెంట్ అప్లికేషన్లు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఉలవపాడు మండలంలో మూడు పీఆర్ ట్యాంకులు మూడు ఉన్నాయని ఇటీవల బాగా వర్షాల పడటం వలన 100% వరి నాటు చేసుకోవచ్చు అని అదే విధంగా ఉలవపాడు పంచాయతీలో నీటి వినియోగదారుల సంఘం ఎన్నికలు 23వ తేదీ జరగవలసి జరగవలసినదిగా వాటిని వచ్చే నెల 8వ తేదీకి వాయిదా వేయడం జరిగిందని తెలియజేశారు. ఈ ఎన్నికల్లో డబ్ల్యుకి 6 టిసి లు ఉంటారని ముందుగా టిసిలను ఎన్నుకొని తర్వాత వారిలో ప్రెసిడెంట్ ని వైస్ ప్రెసిడెంట్ ని ఎన్నుకుంటారని తెలియజేశారు. అదేవిధంగా గృహ నిర్మాణ శాఖ, గ్రామీణ నీటి పారుదల శాఖ, రిజర్వ్ ఫారెస్ట్ శాఖ, మండల విద్యాశాఖ, మత్స్యశాఖ, రోడ్డు రవాణా శాఖ, డిఆర్డిఏ, ఉద్యానవ శాఖ, సాంఘిక సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, పౌర సరఫరాల శాఖ, శిశు సంక్షేమ శాఖ, పంచాయతీరాజ్ శాఖ మొదలైన మండల అధికారులు వారి యొక్క సందేశాలను తెలియపరచడం జరిగింది. ఎంపీడీవో వారు మాట్లాడుతూ ఈ మీటింగ్ లో ఏ సమస్యల గురించి మాట్లాడాము అవి నెక్స్ట్ మీటింగ్ కు రెక్టిపై కాకుండా చూసుకోవాలని అదేవిధంగా మండలంలోని ఎంపీటీసీలు జడ్పీటీసీలకు అధికారులు ముందుగానే ఆహ్వానం పంపాలని జరిగే ప్రతి సమావేశానికి ప్రజా ప్రతినిధులను తప్పక ఆహ్వానించాలని వివిధ శాఖల అధికారులకు తెలియపరిచారు.

అదే విధంగా కొత్తగా జాయిన్ అయినా అధికారులు పంచాయతీ సెక్రెటరీలు ఉలవపాడు మండలంలోని అందరు ప్రజా ప్రతినిధులకు పరిచయం అవ్వాలని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎన్.విజయ, ఎమ్మార్వో వి.లావణ్య, ఎంపీపీ,ఎంపీటీసీలు, జడ్పిటిసిలు పంచాయతీ సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

## ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ పై దాడి చేసిన వారిపై కేసు నమోదు

(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, నవంబర్ 22)

మార్కాపురం ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ గజ్జ నాగరాజు తన సిబ్బందితో కలసి గుండంచర్ల ఫారెస్ట్ బీట్ ప్రాంతంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో గుండంచర్ల గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు కుక్కలతో అడవిలో కనిపించారు. అడవిలోకి కుక్కలను తీసుకొని ఎందుకొచ్చారని అడిగినందుకు ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ పై దాడి చేసి, తన విధులకు ఆటంకపరిచినట్లు ఇచ్చిన రిపోర్ట్ మేరకు పెద్దారవీడు ఎస్ఐ పి అనిల్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మద్యం అమ్మకాలపై తనిఖీలు

(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, నవంబర్ 22)

మండలంలోని హనుమాన్ జంక్షన్ కుంటలో అక్రమంగా మద్యం అమ్ముతున్న షాపులపై ఎస్ఐ అనిల్ కుమార్‌కు అందిన సమాచారం మేరకు సంగటి హొటల్లు, డాబా హొటల్, బడ్డీ కోట్లలో తనిఖీలు నిర్వహించారు. వారికి కౌన్సిలింగ్ ఇచ్చి మద్యం అమ్మకాలు ఎట్టి పరిస్థితుల్లో చేయకూడదని మద్యం తాగించకూడదని వారికి తెలియజేసి నోటీసులు అందజేశారు. వీరి వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.





## బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే తాటిపర్తి



(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, నవంబర్ 22)

మండలంలోని శివాపురం గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు వల్లెల ఈశ్వర్ రెడ్డిపై త్రిపురాంతకం మండలం నడిపాలెం లో పొలం వివాదంలో తలపై గొడ్డలి దాడి చేయగా తీవ్రంగా గాయపడి నరసరావుపేటలోని సాయి తిరుమల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ క్రమంలో బాధితులను యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్, వైసీపీ నాయకులు పరామర్శించారు.




## 7 మద్యం బాటిళ్లు సీజ్

(షణ్ముఖ వెలుగు, మద్దిపాడు, నవంబర్ 22)

మద్దిపాడు మండలం గుండ్లపల్లి గ్రామంలో అక్రమంగా మద్యం అమ్ముతున్నారని మద్దిపాడు ఎస్ఐకి సమాచారం రావడంతో కొప్పోలు ప్రమోదు కుమార్ తన ఇంటిలో అక్రమ మద్యం అమ్ముతూ ఉండడంతో వ్యక్తిని అదుపులోకి తీసుకొని, అతని వద్ద 7 మద్యం బాటిళ్లను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు మద్దిపాడు ఎస్ఐ శివరామయ్య తెలిపారు. అక్రమంగా మద్యం అమ్మినా, బెల్ట్ షాపులు నిర్వహించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తెలిపారు

## బిందు, తుంపర్లు నీటి సాగు పథకాలపై సమీక్ష



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 22)

మండల కేంద్రమైన ఉలవపాడు రైతు సేవ కేంద్రం 3 నందు శుక్రవారం గ్రామ వ్యవసాయ, ఉద్యాన సహాయకులకు, సూక్ష్మ సేద్య పథకాలు, ప్రభుత్వ రాయితుల పై ఉద్యాన అధికారి బి జ్యోతి, వ్యవసాయ అధికారి బి తిరుమల జ్యోతి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బిందు, తుంపర్లు నీటి సాగు పథకాలు వైపు రైతులను ప్రోత్సహించాలని, రిజిస్ట్రేషన్ల వేగవంతం చేయాలి అన్నారు. రబీ ఈ క్రాప్ మీద రిజిస్ట్రేషన్ వేగవంతం చేయాలని చెప్పారు.

## రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునికి సన్మానం

(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, నవంబర్ 22)



మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పొదిలికొండపల్లెలో హిందీ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న డాక్టర్ మొర్రి. పిచ్చయ్యకు ఇటీవల రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును రాష్ట్ర ముఖ్యమంత్రి , విద్యాశాఖ మంత్రి చేతుల మీదుగా ప్రధానం చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని స్థానిక ఎంఆర్సి నందు మండల విద్యాశాఖ అధికారైన కే.వెంకటేశ్వర్ల అధ్యక్షతన ఆత్మీయ అభినందన సభ జరిగింది. మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ... రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ఈ ప్రాంతం వాసికి రావడం ఆనందంగా ఉందని, పిచ్చయ్య సేవలు అభినందనీయమని అన్నారు. మండలం లో పనిచేస్తున్న ఉపాధ్యాయ సిబ్బంది అవార్డు గ్రహీత అయిన డాక్టర్ మొర్రి. పిచ్చయ్య యొక్క సేవలను ప్రశంసించి దుశ్శాలువ, పూలమాలతో ఘన సన్మానం చేశారు. పిచ్చయ్య మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభివృద్ధికి, హిందీ భాషాభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

## పొడపాటి తేజస్విని కలిసిన గూడూరి ఎరిక్షన్ బాబు



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, నవంబర్ 22)

విజయవాడలోని హరిత బెన్మ్ పార్క్ నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత, సంస్కృతి కమిషన్ చైర్మన్‌గా ప్రకాశం జిల్లా వాసి పొడపాటి తేజస్వి శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమెను కలిసిన యర్రగొండపాలెం టీడీపీ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## టిడిపి సభ్యత్వంలో దూసుకుపోతున్న ఆవుల రవణమ్మ





(షణ్ముఖ వెలుగు, పామూరు, నవంబర్ 22)

మండలంలోని తిరగలదిన్నె గ్రామంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని టిడిపి నాయకురాలు ఆవుల రవణమ్మ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కష్టపడే ప్రతి కార్యకర్తకు అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మల్లె బోయిన శివరామయ్య, టిడిపి నాయకులు, తిరగదిన్నే గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## 26వ తేదీన జాబ్ మేళా

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 22)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి కార్యాలయం, సీడాప్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 26వ తేదీన చీమకుర్తి లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు 3 కంపెనీలతో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి జే రవితేజ యాదవ్ తెలియజేశారు. భారత్ ఫైనాన్షియల్ ఇన్‌క్లూజన్ లిమిటెడ్ (ఇన్డస్ బ్యాంక్), జెర్సీ డైరీ, బ్రహ్మ సాయి ఎడ్యుకేషనల్ సొసైటీ 3 కంపెనీలు పాల్గొనుచున్నాయి .కావున జిల్లాలోని 19 సంవత్సరాల నుండి 30 సంవత్సరాల మధ్య గల, ఇంటర్, డిగ్రీ, ఐటిఐ, డిప్లొమా, బీ టెక్ పూర్తిచేసిన నిరుద్యోగ యువతీ యువకులు ఇంటర్వ్యూ కు పాన్ కార్డు, ఆధార్ కార్డు , సరిఫికేట్స్ జిరాక్స్ కాపీలతో హాజరు కావాలని తెలిపారు. ఇంటర్వ్యూలో ఎంపిక కాబడిన అభ్యర్థులకు నెలకు జీతం రూ.12 వేల నుండి రూ.20 వేల వరకు ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. మరిన్ని వివరములకు స్కిల్ హబ్ కోఆర్డినేటర్ షేక్ బాష 9963005209 నంబర్‌ను సంప్రదించగలరు.

## జువ్విగుంటలో బెల్ట్ షాప్‌పై దాడి

### వ్యక్తిని అదుపులోకి తీసుకున్న ఎస్ఐ రమేష్ బాబు




(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, నవంబర్ 22)

మండలంలోని జువ్విగుంట గ్రామంలో అక్రమంగా మద్యం బెల్టు షాపు నిర్వహిస్తున్న ఒకరిని అదుపులోకి తీసుకుని 27 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ రమేష్ బాబు తెలిపారు. ఎవరైనా అక్రమ మద్యం వ్యాపారం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com